315687

Reg. No. 1118

దినపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Thursday, 22-7-43 No. 94

సిసిలీలో సగంభాగం మిత్రసేనల వశమైనది

ఎన్నానగర ఆక్రమణము

అక్షీసు యుద్ధతంత్రంగూర్చి ఊహలు

ఉత్తరాఫ్రికా, జూలై 21:—

కెనడాసేనలున్నూ, అమెరికను సేనలున్నూ సిసిలీ దీవిలో మధ్యస్థంగానున్న ఎన్నానగరమును పట్టుకొనెను అని ఆజీర్సు రేడియోద్వారా అమెరికను వార్తాప్రచారకుడు వెల్లడించెను.

ఇటాలియను ప్రభుత్వప్రకటన

రోము, జూలై 21:—

ఇటాలియనుప్రభుత్వం నేటి ప్రకటించెను:—ఎన్నానగరం ఖాళీ చేయబడెను. సిసిలీదీవిలోని మధ్యభాగంలో అక్షసేనలు చాలా తీవ్రంగా పోరాడిన పిమ్మట కోట్టానిసెట్టా అనుపట్టణమును, ఎన్నా అనుపట్టణమును ఖాళీచేసి క్రొత్త స్థావరములకు మకాములకు చేరినవి.

కాటానియాకు దక్షిణప్రాంతమున జర్మనుసేనలతో పోరాటం

ఉత్తరాఫ్రికా, జూలై 21:—

కాటానియాకు దక్షిణప్రాంతమున బ్రిటిషు సేనలతో జర్మను సేనలు ఎదిరించి పోరాడుచున్నవి కాని, జర్మనులకు చాలా జనవష్టము కలుగుచున్నది. అక్కడ జర్మనులు నిలువలేకపోవుచున్నారు. కెనడాసేన సిసిలీ దీవిలోని పశ్చిమభాగమందు ముందుకు సాగిపోవుచు నే యున్నది.

కాటానియా నగరం ఖాళీచేయబడినట్లుగా ఇటలీప్రభుత్వం అంగీకరించి ప్రకటన చేసెను. కాటానియానగరం సిసిలీ దీవికి మధ్యలోఉన్నది. కాటానియానగరమునుండి సిసిలీదీవి పశ్చిమసముద్రతీరమునకు పోవు రైలుమార్గము కాటానియానగరమునుమీదుగా పోవుచుండును. సిసిలీకి వాయవ్యంగాఉన్న పాలెర్మోతీరపుకు కూడా ఎన్నామీదుగా రైలుమార్గం కలదు. ఎన్నానగరమునుండి నలువైపులకు ముఖ్యమైన పెద్దరహదారులుపోవుచున్నవి.

సిసిలీలోసగం మిత్రమండలి వశమైంది

ఉత్తరాఫ్రికా, జూలై 21:—

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—

ఇంతవరకు సిసిలీదీవిలోని సగంభాగం మిత్రసేనల వశమైనది. నిన్న అమెరికను సేనలున్నూ, కెనడాసేనలున్నూ ఎన్నానగరంలో ప్రవేశించెను. ఈ నగరం సిసిలీదీవికి నడిబొడ్డువంటి కేంద్రస్థానంగా అనేకరహదారులకు కూడలిగా ఉంది. మిత్రసేనలు ఎన్నాదాటి ఇంకను ఉత్తరంగా పోవుచున్నవి.

కాటానియా మాగాణప్రాంతమునకు ఉత్తరాగ్రమునందును, దక్షిణాగ్రమునందును మిత్రసేనలు చేరియుండుటవల్ల మధ్యనున్న శత్రుసేన చిక్కువడి చాలా ప్రమాదావస్థలో ఉన్నది. కాటానియానగరమును రక్షించుటకై జర్మనులు యెదురుదాడి తీవ్రంగా సాగించుచున్నారు. రణరంగమునందు జర్మనుసైనికుల కళేబరములు యెక్కడచూచినను వెదజల్లినట్లుగా పడియున్నవి. కాటానియానుండి మెస్సీనాకు పోయెడి పెద్ద రాజమార్గమును శాపాడుటకై జర్మనులు అవస్థపడుచున్నారు. జర్మనులు ఇంతతీవ్రంగా పోరాడుచుండినను, బ్రిటిషుఅష్టమ సైన్యము ముందంజవేయుచునే యున్నది.

ఇటాలియను సైనికులకు మోటారు లారీలు లేకుండా వారిని విడిచిపెట్టి, వారి మోటారు లారీలను జర్మనులు తీసికొని ఆ మోటారులారీలు ఎక్కి పారిపోవుచున్నారు. మోటారు లారీలు లేకుండా విడిచిపెటబడిన రెండు ఇటాలియను డివిజనులసేన సిసిలీ పశ్చిమతీరమునుండి తూర్పువైపుకు నడచిపోవుచున్నవి. ఈ ఇటాలియను డివిజనుల తాలూకు సైనికులు యుద్ధఖైదీలుగా అమెరికను సైనికులకు కెనడా సైనికులకు తండోపతండములుగా పట్టబడుచున్నారు. ఉత్తరాఫ్రికా యుద్ధంలోకూడా ఇటాలియనులకు మోటారులారీలు లేకుండా వారి నన్నింటిని జర్మనుసైనికులే ఉపయోగించుకొని ఎల్ ఆలీమీనుద్వ ప్రారంభమైన యుద్ధమునాటి నుండియు పారిపోవుచుండిరి. ఇటాలియను సైనికులకు తగినన్ని ఆహారసామగ్రులు, మందుగుండు సామానులుకూడా సప్లయి చేయబడుటలేదని పట్టుపడిన ఇటాలియను సైనికులు చెప్పుచున్నారు. సిసిలీలో శత్రువులు తగినంత కట్టుదిట్టంగా యుద్ధం చేయటంలేదు కాటానియామాగాణములో జర్మనుసైనికులు కొంతవరకు తీవ్రంగా ఎదిరించి పోరాడుచుండినప్పటికి వారిస్థితి చాలావిపాదకరంగానే ఉన్నది. కాటానియా యుద్ధంలో జర్మనులకు అపార సైనికనష్టం కలుగుచున్నది.

సిసిలీ దీవిలోని యీశాన్యప్రాంతంలో సైనా అక్షసేనలు సమర్థంగా పోరాడి నిలుబడుచే మో యున్నంతసేపు చూడవలసినవిషయమైయున్నది. ఏది ఎట్లున్నను ప్రస్తుతము కాటానియాచుట్టు యుద్ధంలో శత్రుసైన్యమునకు స్థానబలిమి తొలగిపోయినది.

పోస్తాప్రాంతంలో ఉన్న (1) ట్రపానీ (2) మర్సాలా అను రేవుపట్టణములను శత్రుసేనలు రక్షించుటకు పూనుకొనుటలేదు. ఆ రెండు రేవుపట్టణములలోనివారు తమగతి తామే చూసుకోవలసియున్నారు.

కాటానియా దెన్నుతభాగములో మిత్రమండలి సేనలు దిగుచున్నవి

వాషింగ్టన్, జూలై 21:—

కాటానియా నగరమునకు దక్షిణంగా ప్రస్తుతము పెట్టపోరాటము జరుగుచున్నను, కాటానియాకు ఉత్తరప్రాంతములో మిత్రసేనలు ఆకాశమార్గముగా విమానం మీద వెళ్లి దిగుచున్నవి. ఇవన్ని పోరాడుచున్న జర్మనులు 15 వ టాంకు దళమున్నూ గోరంగారి సాయుధ మోటారు దళమున్ను చాలా వరకు నష్టమైనను చాలా భాగము ఇంకా చెక్కుచెదరకుండానే యున్నది.

కాటానియా యుద్ధములో జర్మను సంకల్పమేమిటి?

ఆజీర్సు, జూలై 21:—

కాటానియా మైదానములలో కొంత జర్మను సేన ఎదిరించి పోరాడుచున్న సమయంలో, వెనుకవైపున మిగిలియున్న జర్మను సేన భద్రంగా పారిపోవలెనని దెరుంచి వారికి అంగరక్షగా జర్మనులు పోరాడుచున్నారో, లేక కొత్త జర్మను సేనలు ఈ యుద్ధరంగంలోనికి వచ్చేవరకు ఇచటి జర్మనుసేన పోరాడుచుండవలెనని సంకల్పించి పోరాడుచున్నదో ఇంకను స్పష్టంగా బోధపడుట లేదు.

ఈశాన్యంగా మెస్సీనావైపుకు జర్మనుసేన వలాయనం

అక్షసేనలు సిసిలీ యీశాన్యప్రాంతమందున్న మెస్సీనా వైపుకు పలాయనమగుటకు ప్రారంభించినవని కొత్తగా వచ్చిన వార్తల వల్ల తెలియుచున్నది. ఎన్నానగరం మిత్రసేనల వశమైన పిమ్మట సిసిలీ పశ్చిమభాగంలోని శత్రుసేన తూర్పువైపుగా పోవుచున్నవి. ఇవి యన్నియు యీశాన్యంగా పారిపోవుచున్నవి. అని మిత్రమండలి సైనికులు పేరుచూచినచ్చి తెలియజేయుచున్నారు.

ఈజెనుహావరుగారి ప్రకటన

ఉత్తరాఫ్రికా, జూలై 21:—

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు తెలియజేయుచున్నాడు.

నేటిసాయంకాలం మిత్రసేనల సర్వసేనానియగు యీజెనుహావరుగారి రిట్లు ప్రకటించిరి:—

బ్రిటిష్ అష్టమసైన్యం పోరాడుచున్న ప్రాంతం చాలా ప్రతిబంధకములుగల భూభాగమైయున్నది. కొండలు నదులు అడ్డగిస్తుముగా మార్గమును నిరోధించుచున్నది. అందువల్ల ఆకొండలలో ఎక్కడెక్కడ శత్రుసైన్యము దాగియున్నదో కనిపెట్టి ముందుకు మెల్లిగా సాగిపోవాలి. ఈ కారణం చేత బ్రిటిషు అష్టమ సైన్యము యొక్క పురోగమనము నిదానంగా సాగుచున్నది. కాని అమెరికను సేనకు ఇంక మార్గ నిరోధము లేదు. అందువల్ల అమెరికను సేన శీఘ్రంగా ముందంజవేసి, సిసిలీలో ఎక్కువ భాగాన్ని ఆక్రమించి శత్రుసేనను అరికట్టి నలువైపుల బంధింపగలుగుచున్నది.

సిసిలీలో మిత్రసేనలకు విజయము లభించుననుట నిశ్చయము.

జర్మని స్వతంత్ర పక్షస్థాపన

రష్యాలోని యుద్ధఖైదీల చర్య

హిట్లరును అధికారమునుండి తొలగించు సంకల్పం

మాస్కో, జూలై 21:—

"స్వతంత్ర జర్మనీ" అను పేర నొక జాతీయోపసంఘము (నేషనల్ కమిటీ) సోవియటు రష్యాలో యేర్పరుపబడినది. దీనిలో రష్యాయందలి జర్మనులు సభ్యులుగా నున్నారు. ఈ సంఘమునకు సుప్రసిద్ధ జర్మను గ్రంథకర్త ఎరికోవీనర్టు అధ్యక్షుడు. జర్మన్ యుద్ధఖైదీలు, రీడ్‌స్టాగ్ డెప్యుటీలు, రెడ్ యూనియను సభ్యులు నున్నగు ప్రముఖులు సభ్యులు. జూలై 12,13 తేదీలలో యుద్ధఖైదీలసభ మాస్కోలో జరిగినమీదట సదరు ఉపసంఘమేర్పరుపబడెను. ఈసభకు రష్యాయందలి జర్మన్ ఖైదీల శిబిరములన్నిటినుండియు ప్రతినిధులు వచ్చియుండిరి. జర్మనుభాషలో ఈ కమిటీ ఒకపత్రికను ప్రచురించుచున్నది. ఈపత్రిక యొక్క మొదటిసంచిక యిదివరకే వెలువడినది.

జాతీయ జర్మను ప్రభుత్వమేర్పడవలెను

సదరు "నేషనల్ కమిటీ" గావించిన ఈ క్రింది విజ్ఞాపనమును ప్రవాదాపత్రిక ప్రచురించెను:—

హిట్లరు జర్మనీనాశమునకు కారణభూతుడగుచున్నాడు. జర్మనీపతనము చూపుమేరలోనున్నది. హిట్లరుతో నెవ్వరు సంధిచేసికొనరు. ఈ కారణముచేత, జాతీయజర్మను ప్రభుత్వము నేర్పరుచు పనిని ఆపియుంచవలులేదు. జర్మను ప్రజల స్వాతంత్ర్యయుద్ధం మూలకంగా మాత్రమే ఈ జాతీయ ప్రభుత్వ మేర్పడగలదు. ఈ ప్రభుత్వము వెంటనే యుద్ధముఆపి, సైన్యములను జర్మనీకి విలిపించుకొని సంధిరాయబారములు ప్రారంభించును."

జర్మనీలో కొట్టుకు ప్రతికూల ప్రచారము

స్టాక్‌హోం, జూలై 21:—

హిట్లరుకు ప్రతికూలమగు కరపత్రములు వేనకు వేలుగా ఆదివారమునాడు బర్లినులోను బర్లిన్ పరిసరజిల్లాలోను వెదజల్లబడెనని గోట్‌బోర్గ్స్ హాండెల్స్ వైడింజస్ పత్రికవ్రాయుచున్నది.

560 సర్బులు ఉరితీయబడిరి

జూరిచ్, జూలై 21:—

నలుగురు జర్మనుఅధికారుల హత్యకు ప్రతీకారముగా 15 రోజులక్రిందట 560 మంది సర్బులు ఉరితీయబడిరని బెల్‌గ్రేడు నుండి వచ్చిన ఒక ప్రయాణికుడు నేడు చెప్పెను. వీరిలో నధికసంఖ్యాకులు కాన్‌సెంట్రేషను క్యాంపులలోనివారు. కాని చాలామందిని యిష్టమువచ్చినట్లు బెల్‌గ్రేడు వీధులలో ఆరెస్టుచేసి తమ్ము నుత్తింపుటకు వీలున పత్రములను చూపజాలని వారినెల్ల కాల్చివేసిరి. ప్రతిరోజు చాలామంది ఉరితీయ బడుచున్నారు. అని ఆ ప్రయాణికుడు చెప్పెను.

లయన్సులో తిరుగుబాటు

జూరిక్, జూలై 22:—

నిన్న లయన్సులో (ఫ్రాంసు) కొమ్ములాట జరిగెనని నమ్మశక్యముగా తెలియుచున్నది. యుద్ధరంగము లన్నిటినుండియు వచ్చు వార్తలు ప్రజలకు మితిలేని ఉద్రేకము కలిగించుటచే వారూరకుండజాలక పోయిరి. పోరాటమునకు సంబంధించిన వివరము లింకను తెలియలేదు.

యుగోస్లావియా తిరుగుబాటు

కైయిరో, జులయి 21:—

బోస్నియా హెర్జ్, మధ్యభాగములలో పోరాట మింకను ఘోరముగా జరుగుచున్నట్లు యుగోస్లావియానుండి యిచ్చటికివచ్చిన వార్తలవలన తెలియుచున్నది. ఆ ప్రాంతములలో 'పార్టిజాన్' సేనాధిపతియగు టిటో నాయకత్వమున మాంటెనీగ్రోనుండి వెడలివచ్చిన 'పార్టిజాను' సేన విజృంభించి క్రొయేషియా, క్రొయేషియా మున్నగునవి శత్రుపట్టణములను అక్షరాజ్య సేనలనుండి లాగుకొనెను. మాంటెనీగ్రోలో తమసంఖ్యకంటె రెండింతలు సంఖ్యగల సేనలతో పోరాడుచుండిన మూడు 'పార్టిజాను' దివిజములు అక్షరాజ్యముల రాకపోకల మార్గములపై నిరంతరదాడులు గావించు నుద్దేశ్యముతో తప్పించుకొనిపోయెను. అక్షరాజ్యములవారు ఇటలీకి సేనలను మరలింపవలసిన సమయమున కలిగిన ఈ విజయము మిత్రమండలి ఉద్యమమునకు కలిగిన గొప్ప విజయముగా పరిగణింపబడుచున్నది.

మరియొక శుభవార్తగూడ యిచ్చటికి చేరినది. అడియేదన, సర్బియాలో మైకేలోవిక్ నాయకత్వమున నేకమైన సేనలు క్విస్లింగను 'బెట్రిక్సను' నిరాకరించియున్నారు. ఈతడు మైకేలోవిక్ ప్రభుత్వములో చేరియున్నట్లు చెప్పుచు, మైకేలోవిక్ ఆపరా మాచుకొని, అక్షరాజ్యముల సైనికసహాయముతో 'పార్టిజానులతో' పోరాడుచుండెడు. దేశము నాక్రమించుకొనియున్న అక్షరాజ్యములవారితో నిదివరకు మాదిరిగానే మైకేలోవిక్ సైన్యములు ధైర్యసాహసములతో పోరాడుచున్నవనియూ, పరోపాయందలి యితర భాగములందువలెనే యుగోస్లావియా ప్రతిఘటన మిత్రమండలి వారి దండయాత్ర ప్లానులతో సన్నిహిత సంబంధము కలిగియున్నదనియు అధికారరీత్యా తెలియుచున్నది. తాము 1942 సంll వసంతకాలము లగాయతు క్రోటు రైళ్వేలమీద నడచుచున్న 250 రైలుబండ్లపై దాడిగావించి, నాశమొనర్చినట్లు క్రోషియాయందలి పార్టిజాన్లు సప్రమాణంగా చెప్పుచున్నారు. యుగోస్లావియా ప్రతిఘటన మెంత విజయవంతే మయ్యెనో యిందువల్ల తెలిసికొనవచ్చును.

రోముపై దాడి - పోపు విచారం

పురాతన ధర్మగ్రంథములు నాశనమైనవి

రోము, జూలై 21:—

రోములో నివసించుచున్న క్రైస్తవమతగురువగు పోపుగారు రోములో ప్రధాన అర్చకులగు కార్డినల్ ఫ్రాంకెస్కోగారికి ఒకలేఖ వ్రాసినట్లు ఇటాలియను వార్తాసంఘము తెలుపుచున్నది. రోముపై దాడి జరిపినందుకు ఆలేఖలో పోపుగారు ఇట్లు తమ విచారము తెలిపుచ్చిరి:— విమానదాడులవల్ల స్వసమకూకుండ రోమునగరమును కాపాడుటకు చేయుగలదంతయు చేసితిమి. రోము నగర మధ్యభాగమున మా నివాసస్థానమున్నది (దీనికి వాటికన్ అని పేరు) నగరమధ్యమున నుండుటచేత దాడివల్ల నష్టము దీనికే ఎక్కువ. ప్రపంచమునందంతటుగల రోమన్ కాతలిక్ క్రైస్తవమతస్థులకు పూజ్యములగు ఆలయములు గ్రంథాలయము లిక్కడనే యున్నవి. కనుక వీటికి బాంబుదెబ్బల తగలకుండుటకై మాపీఠము ఈ యుద్ధములో ఎవరిపక్షమునను చేరకతన తాటస్థ్యమును వెయ్యివిధముల కాపాడుకొనుచుండెను. ఉద్ధరుగు సాగించు దేశములు మాజోలికి రావుగదా అను ఊరటకు చోటున్నదనుకొంటిమి. ఆ ఆశభగ్నమైనది పురాతన ఇటాలియను ధర్మగ్రంథములు గల సాంటాబార్బరా భాండాగారము బాంబుల వల్ల చాలాభాగము నాశనమైనది. ఎంతో జాగ్రత్త తీసికొన్నను, పవిత్రమగు రోము నగరమున వైజ్ఞానిక ప్రాముఖ్యముగల భవనములకు చేటుమూడకుండ కాపాడుట చాలా వరకు అసంభవమని మొన్నటి అనుభవము ఋజువుచేసెను."

రెండోదాడివార్త ధృవపడలేదు

లండను, జూలై 21:—

నిన్నరాత్రి రోముమీద రెండోమారు శత్రువిమానదాడి జరిగిందని జర్మనులేడియో యీనడను చెప్పెను.

రోముమీద రెండోదాడి జరిగినట్లు జర్మనువార్తలు యిప్పటికి స్థిరపడలేదు.

ఇటలీ విమానాశ్రయంపై బాంబులు

కైరో, జూలై 21:—

నేటి మధ్యప్రాచ్య సైనికప్రకటన యిట్లు తెలుపుచున్నది.

అక్. ఏ. యఫ్. విమానాలు ఇటలీ మొనలో గల విభోవెలెంషియా విమానాశ్రయము మీద జూలై 19, 20 రాత్రి దాడిగావించి అక్కడ భవనాలలో మంటలు లేపివేసెను. విమానాశ్రయము మీద బాంబులు వేలుట కాకనచ్చెను. మిత్ర విమానాలన్నీ భద్రముగా తిరిగి వచ్చెను:

నేపుల్సును కాంపానియా, కాలబ్రియా, పార్టినియాలలోని ప్రాంతాలను మిత్రవిమానాలు దాడి గావించినట్లు ఇటాలియను ప్రకటన తెలిపెను.

జర్మను నావల ముఠావై దెబ్బ

లండన్, జూలై 21:—

నిన్నటిరోజున ఆక్కుటిక్ పోస్తాకు ఆకలగా బయలుదేరిన ఒక జర్మను నావల ముఠావై 33 బాంబర్లు దెబ్బతీసినవని జర్మను వార్తాసంఘము యీరాత్రి తెలిపెను.

ముసోలినీ మళ్లీ రోము చేరెను

లండన్, జూలై 21:—

ముసోలినీగారు మళ్లీ రోముకు వచ్చారని ఇటాలియను వార్తాసంఘం తెలిపెను.

ఉత్తర పసిఫిక్ రంగము

కిస్కావై అమెరికనునౌకాదళ సంరంభము

వాషింగ్టను, జూలై 21:—

జూలై 20 వ తేదీ ఉత్తర పసిఫిక్ ప్రాంతమున అలయ్యాషియను దీవులలోని కిస్కా దీవిలో గెర్హార్డ్ రేవు మీదను జపానుసైనికశిబిరములమీదను చిన్న అమెరికను యుద్ధనావలు ఫిరంగిగుండ్లు ప్రయోగించెను. శత్రువు ఎట్టి ప్రతిక్రియయు చేయలేదు.

ఓరెలుకు ఏడుమైళ్లలో సోవియటు సైన్యములు

బియల్గరాడు ప్రాంతాన శత్రుపరాజయం

రష్యను పురోగమన వివరములు

మాస్కో, జూలయి 21:—

సోవియటు సేనలు ఓరెలుకు ఏడు మైళ్ల దూరమునున్న స్థలమును చేరుకొన్నవి.

ఓరెలుకు వాయవ్యమున పనిచేయుచున్న సోవియటుసేన బ్రియాన్స్కుకు 30 మైళ్లదూరమున గల బ్యూకీ అను స్థలము వరకు వచ్చినది. బ్రియాన్స్కు, ఓరెలుకు వాయవ్యమున శత్రువుకు గల ముఖ్యసైనిక కేంద్రము. ఓరెలుకు పడ్డయిలు వచ్చుట, బ్రియాన్స్కు జుడిడేయే.

ఓరెలుకు తూర్పున, బరోసెజు-ఓరెలు రైలుమార్గమునకు సమీపమున దక్షిణమున, బెరోఖెట్టునుండి మరొక రష్యనుసేన 10 మైళ్లదూరము త్రోసికొనివచ్చెను.

తమవారు ఇచ్చట మరి నాలుగైదుమైళ్లు ముందుకు సాగినట్లును, ఓట్రాడో పోస్టుఖా మొదలగు నూరుస్థలములను పట్టుకొన్నట్లును సోవియటుప్రకటనలో కలదు. పోస్టుఖా ఓరెలుకు తొమ్మిదిమైళ్లు ఈశాన్యం.

బియల్గరాడ్ ప్రదేశమున జర్మనుల ఓటమి

ఓరెలుప్రదేశమునకు దక్షిణమున బియల్గరాడు ప్రదేశమున శత్రువు అపారసన్నాహముతో గావించిన దండయాత్ర సంపూర్ణమైన అపజయముకాంచినది. మరల ఇచ్చట జర్మనులు తలయెత్తజాలరని రష్యను పత్రిక యగు రెడ్‌స్టారుకు వార్తవచ్చెను. జర్మనులు నిలువజాలక పరుగన వెనకకు పోవుచున్నారు. మందుగుండువచ్చి దెబ్బకొట్టు సామర్థ్యము రష్యనులకు అబ్బియున్నది. ఇక్కడ శత్రువునష్టము చాలావిపరీతము.

సోవియటుప్రకటన మరికొన్ని వివరములు తెలుపుచున్నది. "ఓరెలుకు కుత్తరమున శత్రువు గావించు తిరుగుదాడులను మట్టింపుటలో రష్యనులు ప్రత్యేకప్రావీణ్యము కనబరచుచున్నారు. జర్మనులు క్రొత్తటాంకుదళములను కాల్బలదళములను తొందరతొందరగా తెప్పించుచున్నారు. కాని వారి కెక్కువబలమును వాడిన కొలదియు ఎక్కువనష్టమునకు లోనగుట తప్పదే, ఇతరప్రతిఘాతజనము గాంచుట లేదు.

ఓరెలుకు దక్షిణమునను తూర్పునను శత్రుప్రతిఘటనము తీవ్రముగానే యున్నప్పటికిని, సోవియటు పురోగమనమునకు విఘ్నకారిగా పరిణమించలేదు. వెయ్యిమంది శత్రుసైనికు లాకచోట మృతిపొందిరి.

యూక్రేను రంగం

ఓరెలు-కుర్స్కు-బియల్గరాడు ప్రాంతమునకు దక్షిణము అను యూక్రేనురంగంలో ఇరియమునకు దక్షిణమున చాలాస్థలములనుండి శత్రువు వెనుకకు తగ్గెను.

వారాషిలాగ్రాడుకు వైరుతిగా గల జర్మను రక్షణలను సోవియటుసేన ఛేదించి కొన్ని ముఖ్యమగు కొండలను వశపరచుకొనెను.

సోవియటు విమాన సంరంభం

సోవియటు విమానములు బియల్గరాడు చుట్టుప్రక్కలగల శత్రుసేనపై అతిఘోరముగా బాంబులువేసి చాలా యుద్ధసామగ్రినిహతమొనర్చెనని తెలియవచ్చెను.

సిసిలీలో క్రొత్తప్రభుత్వం: ప్రజల సంతోషం

ఫాసిస్టు ఉపదేశాలను రూపుమాపుతున్నారు

సిసిలీ, జూలై 18:—

సిసిలీలో మన్న రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

సిసిలీలో మిత్రమండలి ఆక్రమించిన ప్రాంతములో మిత్రమండలి తాత్కాలికంగా ఒక మిలిటరీ ప్రభుత్వమును ఏర్పాటు చేసినది. ఈ ఆక్రమిత ప్రాంతంలో స్కోర్డియా పట్టణంలో ఒక గోడమీద ఫాసిస్టు తత్వమును వెల్లడించెడి మనులో నీయొక్క ఉపదేశవాక్యములు వ్రాయబడియుండెను. వాని నన్నింటిని నామరూపము లేకుండా కొందరు పొడుగైన గెడలకు చిరగుడ్డలుకట్టి తుడిచివేయుచున్నారు.

ప్రజలుచేస్తున్న యీపనినిబట్టి ప్రజలలో క్రొత్తప్రబోధం కలిగిందని చెప్పవచ్చు. ఫెర్లనగర మునిసిపలు అధ్యక్షుడు చాలా గుర్తాన్నడనియు, ఫెర్లనగరంలోని ఫాసిస్టులు నందరిని తొలగించివేయవలె ననియు విన్నవించారు. ఫెర్లనగరంలోని ఒక పౌరప్రముఖుడు అచటి మిత్రమండలి ప్రభుత్వాధికారులకు వ్రాసెను.

అచటి మేయరున్ను, స్థానికాధికారులన్ను ఫాసిస్టుపార్టీవారే. వారందరు మిత్రమండలి అధికారులకు తోడ్పడుటకు నిశ్చయించుకున్నారు. అందువల్ల వారు తమ పదవులలో ఉంచబడియున్నారు. కాని, ఇంతమాత్రంచేత ఫాసిస్టు ప్రతిక్రియాలోద్యమం స్పష్టంగా ప్రారంభమైనదని సిద్ధాంతీకరించుటకు తరుణం రాలేదు. ఫాసిస్టు నాయకులు చాలామంది యీప్రాంతాలనుండి పారిపోయిరి. ఈ ఫాసిస్టు నాయకులు ఇచటినుండి పారిపోయినందుకు సిసిలీ ప్రజలు సంతోషిస్తున్నారు. మిత్రమండలి సిసిలీలో దిగినందుకు సంతోషిస్తున్నారు. సిసిలీలో పంటలు సమృద్ధిగా ఉన్నది కాని, ప్రజలు పండించిన పంటను యీనాళ్లు ఇటలీ ప్రభుత్వాధికారులకు ఒప్పగింపబడుచున్నది. అందువల్ల భూమి పండినా, ప్రజలు ఎండుచు తిండిలేక మాడుచున్నారు. కాని మిత్రమండలి అధికారులువచ్చి ఆప్రాంతంలోని పంటను ఆ ప్రాంతవాసులకే సప్లయి చేయించుచున్నారు. ఇచటి క్రయ్యద్రవ్య సంఘాధిపతులు అందరికంటె నందుగా మిత్రమండలి అధికారులకు ఎక్కువగా తోడ్పడుచున్నారు.

భన్సాలే వ్రభృతుల మునారు వ్రయాణం

వార్ధా, జూలై 21:—

ఆచార్య భన్సాలేగారున్ను స్వర్గీయ సేఠు జమ్నాలాలుబజాజాగారి ధర్మపత్ని జానకీబాయిగారున్ను మరి కొందరున్ను యీనాళ సాయంకాలము వార్ధానుండి మునారుకు బయలుదేరారు.

లైటు అనరబుల్ మార్కిస్ఆఫ్ జట్‌లాండ్ ఎక్సు సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ యిండియా, బెంగాలు గవర్నరుగా నున్న శ్వాడు యిట్లు ప్రశంసించిరి:—

"నేను 1920 సం॥ జులై 17-వ తేదన శక్తి కొమధాలయము సందర్శించితిని, వారు కొమధాలయ ఫ్యాక్టరీలో భారీగా తయారు చేయడం చూచి చాలా ఆశ్చర్యపోతిని. మధుమేహులు, పురాతన శాస్త్రగ్రంథముల ననుసరించి ప్రత్యేకముగా కొమధాలయ యీయను తయారు చేయుచున్నారు."

మృతసంజీవని సుర

పిత్తానికి, అన్నిరకాల లివర్ వ్యాధులకు, నరాలబలహీనత మొదలైన వ్యాధులకు దివ్యమైన ఆయుర్వేద బలవర్ధకాసవము. గొప్ప బబ్బుచేసి కొంచెం కొంచెంగా కోలుకుంటున్నవారికి దివ్యంగా పని చేస్తుంది. పింటు రు. 2-8-0, క్వార్టు రు. 4-8-0. అది నీళ్లకువలె తెల్లగా ఉండును.

అధ్యక్షు మధుర బాబూస్

శక్తి ఔషధాలయ, ఢాకా.

ఇండియా, బర్మాలలో అంతటా బ్రాంచీలు కలవు.

ప్రొప్రయిటర్లు:—మధురమోహన్, లాల్‌మోహన్, ఫణీంద్రమోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

ఫ్రాన్సువిముక్తి సమీపగతము

లండనులో జీరోసేనాని ప్రసంగము

డీగాలు సేనానిగురించి చర్చిలు రహస్యనివేదిక

లండను, జూలై 21:—

ఇప్పుడు లండనులోనున్న ఫ్రెంచి నాయకులగు జీరోగారు బ్రిటిషు సార్వభౌమునితో రెండుగంటలసేపు మాట్లాడికి బ్రిటిషు ప్రధానియగు చర్చిలుగారితో విందారగించిరి.

ఉత్తరాఫ్రికాలో ఏర్పడిన ఫ్రెంచి దాస్యవిమోచన సంఘమునకు స్వతంత్ర ఫ్రెంచినాయకులగు డీగాల్‌గారి తోపాటు అధ్యక్షులగు జీరోగారికి లండనులోని స్వతంత్ర ఫ్రెంచి కేంద్రము స్వాగతమొసగెను. స్వతంత్ర ఫ్రెంచిసేనలను జీరోగారు పరిశీలించిరి.

ఫ్రాన్సుకు త్వరలో విముక్తి

లండనునుండి జీరోగారు రేడియోద్వారా ఫ్రాన్సు ప్రజలకు తెలిపిన సందేశం. "ఫ్రాన్సును జర్మనీ చెరనుండి విడిపించుటకుగాను ఫ్రెంచిసేనను మొట్టమొదట కూడదీసినది, డీగాల్‌గారు. మన సేనలకు శక్తివంతమగు నవీనాయుధ పరికరములను త్వరితత్వరగా సప్లయిచేయుటకు అమెరికా సంయుక్త రాష్ట్ర అధ్యక్షులకు యాజ్ఞల్లుగా రూపొందినది. ఫ్రాన్సు తన స్వాతంత్ర్యమును తిరిగి సంపాదించుకొనుశాలను అనివార్యముగా దాపుకు వచ్చుచున్నది.

ఫ్రాన్సులో నున్న మీకు సైనికులదుస్తులు లేవన్నమాటే కాని సర్వవిధముల జర్మను పక్షపాలకుల పలనచుటకు సైనికులకన్న ఎక్కువగా పాటుపడుచున్నారు. అతి రహస్యముగా వ్యూహము సాగించుచున్నారు. ఇది చాలా ప్రశంసనీయము."

ఫ్రెంచిసేనానుల మార్పులు

ఫలానివయస్సు మీరినవారు సేనానులుగా నుండరాదను వయఃపరిమితిని ఇప్పటికన్న తగ్గించవలెనను డీగాల్‌గారి సూచనను ఫ్రెంచి దాస్యవిమోచన సంఘము ఆమోదించినది.

ఇంగువల్ల 890మంది ఫ్రెంచి సైనికాధికారులు పదవులనుండి వెంటనే తొలగింపవలసివచ్చును. డీగాల్‌గారు తమకిష్టమునేని సైనికాధికారులను తొలగించుకొనుటకు ఈఉత్తరువు అక్కరకు వచ్చును.

డీగాల్‌గారినిగురించి రహస్య నివేదిక

డీగాల్‌గారిని గురించి తమ అభిప్రాయమును వెలిబుచ్చుచు ఒక వ్రాతప్రతిని తాము తయారు చేసినంగతి నిజమేనని బ్రిటిషుప్రధాని చర్చిలుగారు పార్లమెంటు కామన్సుసభలో నేడు గిరించిరి. కాని దానిని సభవారి రహస్యసమావేశములో కాని వెల్లడిచేయుటకు వీలులేదనిరి. ఆదైవసమ సభవారు కోరినచక్కనే అట్లు చేయుదునని.

చర్చిలుగారిచ్రాతప్రతి అమెరికనుపత్రికలో ముందే ప్రకటితమైనది గదా అని అడుగగా ఒక్కొక్కమాటు ప్రభుత్వరహస్యము బయటపడుచుండుననియు, ఇతరదేశములలో అది వెల్లడియైనమాత్రాన బ్రిటిషుప్రభుత్వం తాను నిశ్చయించిన చర్యావిధానమును మార్చుకొనవలసిన అగత్యము లేదనియు చర్చిలుగారు బదులుచెప్పిరి.

రెండోదాడివార్త ధృవపడలేదు

లండను, జూలై 21:—

నిన్నరాత్రి రోముమీద రెండోమారు శత్రువిమానదాడి జరిగిందని జర్మనులేడియో యీనడను చెప్పెను.

రోముమీద రెండోదాడి జరిగినట్లు జర్మనువార్తలు యిప్పటికి స్థిరపడలేదు.

ఇటలీ విమానాశ్రయంపై బాంబులు

కైరో, జూలై 21:—

నేటి మధ్యప్రాచ్య సైనికప్రకటన యిట్లు తెలుపుచున్నది.

అక్. ఏ. యఫ్. విమానాలు ఇటలీ మొనలో గల విభోవెలెంషియా విమానాశ్రయము మీద జూలై 19, 20 రాత్రి దాడిగావించి అక్కడ భవనాలలో మంటలు లేపివేసెను. విమానాశ్రయము మీద బాంబులు వేలుట కాకనచ్చెను. మిత్ర విమానాలన్నీ భద్రముగా తిరిగి వచ్చెను:

నేపుల్సును కాంపానియా, కాలబ్రియా, పార్టినియాలలోని ప్రాంతాలను మిత్రవిమానాలు దాడి గావించినట్లు ఇటాలియను ప్రకటన తెలిపెను.

జర్మను నావల ముఠావై దెబ్బ

లండన్, జూలై 21:—

నిన్నటిరోజున ఆక్కుటిక్ పోస్తాకు ఆకలగా బయలుదేరిన ఒక జర్మను నావల ముఠావై 33 బాంబర్లు దెబ్బతీసినవని జర్మను వార్తాసంఘము యీరాత్రి తెలిపెను.

ముసోలినీ మళ్లీ రోము చేరెను

లండన్, జూలై 21:—

ముసోలినీగారు మళ్లీ రోముకు వచ్చారని ఇటాలియను వార్తాసంఘం తెలిపెను.

సవరణ

తూ॥ గో॥ జిల్లాబోర్డు, కాకినాడ

ఉపాధ్యాయినులు, వృత్తిపనుల ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగములకు దరఖాస్తులు కావలెనని 10-7-43, 12-7-43 వ తేదీలలో ఢీ పత్రికలో ప్రకటించిన దరఖాస్తులు 15-8-1943 వరకు తీసుకొనబడును.

(సం) బి. బి. సర్వారాయుడు,
ప్రెసిడెంటు.

తూ॥గో॥జి॥బోర్డుఆఫీసు, కాకినాడ 17-7-43

నోటీసులు

చిత్తూరుజిల్లా జడ్జి కోర్టులో
A. S. No. 205 of 1942
O. S. No. 44 of 1938

అపీలు వాది:—శ్రీ మహంతు ప్రయాగ దాసుజీ వారు.

ప్రతివాదులు:—D. K. వెంకట లింగము నాయనిం హారు వగైరాలు.

17-వ రెస్పాండెంటుకు నోటీసు

పై నెంబరు దావాలో 9-8-43 తేదీకి విచారణకు వాయిదా వేయబడి యున్నదని పై దావాలో 17-వ రెస్పాండెంటు అయిన శ్రీ రాజా వెలుగోటి ప్రద్యుమ్న కృష్ణ యాచేంద్ర బహదూరు వారికి తెలియచేయడమైనది. ఆ దినము హాజరు కానంటల ఎక్సుపార్టీగా తీర్పు కాబడును.

చిత్తూరు, 21-7-43. } యం. సింగరాచారి, అపీలు వాది వకీలు.

కర్నూలుజిల్లా డోను తాలూకా నెల్లుట్లిగ్రామం రైలుస్టేషనువద్ద నున్న శ్రీరామాంజనేయ జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ 8-8-43 అమ్మబడును.

పై ఫ్యాక్టరీ 6 ఎకరముల విస్తీర్ణములో గట్టి సున్నముతో కట్టిన కాంపౌండు, సుమారు 2000 రేకులతో కప్పబడిన 2 కోటాలు, 16 హార్సు పవర్ ఇంజన్, బాయిలరు, 8 పత్తిజిన్నులు, 2 శనక్కాయ పీలర్లు, 1 పత్తిక్లీనుచేయు ఓపనర్, 1 డేస్టిమిమను, 1 ఎలెక్ట్రిక్ డైనమో, 2 ఆఫీసు రూములు, 2 స్టోరురూములు, కాపురమునకు వసతిగల 5 ఇండ్లు యావత్తు ఇనుప సామానూ, కొరముట్లూ కల్గియున్నవి.

పై జిన్నును పై తేదీన బహిరంగముగా గాని ఆఫీసులోగాని విక్రయించబడును. కొన్నవారు మొత్తములో నాలుగవ భాగం అడ్వాన్సుగా తక్షణమే చెల్లించి తతిమ్మా మొత్తం 10 రోజులలో చెల్లించి రిజిష్టరి ఖర్చులు తామే భరించునట్లు రిపోర్టు చిన్నరామిరెడ్డిగారు, తమ్మినేని సరయ్యగారి వగైరాలతో రిజిష్టరు చేయించుకోవలసినది పై ఫ్యాక్టరిని చూడగోరువారు వాయిదా లోపల వచ్చి చూడవచ్చును.

(Sd) పెనికలపాటి వెంకటప్ప

ఉచితము

మా లేడియం న్యూగోల్డు, ఆభరణాలకు అమ్మి నేలకు రు 800/-బు గతించుకొనండి. ఇది గీటురాయిపై అసలుబంగారంవలె నుండి తీగగాను, రేకుగాను చేయవచును. 6 తులాల లేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు కాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తి వివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ శాంపిల్సుకు పోస్టేజికి ప్యాకింగుకు. 9 అణాలు పంపుడు. పి. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

రగలకు రామబాణం

ఘనసారచందిని

ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అందమగు రంగులకు, స్త్రీల కనుమువ్యాధులకు, మూత్రవ్యాధులకు ప్రజాయుధము.
సీసా 1-కి రు. 1-8-0. అనుపానమునకు చందిని అత్తరు సీసా అ. 8/- వి. పి. అ. 7.

పి. శి. ఏ. అందు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలవంచాంగం

స్వభాను సం॥ ఆషాఢ బ॥ సప్తమి 1943 సం॥ జూలై 23 శుక్రవారం

శు॥ ప తె 4-35 రేవ రా 8-14 వర్జ్య మ 8-34 ల 5-7 వ

బ॥ అష్టమి జూలై 24 శనివారం

శ॥ ఆ రా 8-32 అశ్వి రా 2-54 వర్జ్యం రా 10-56 ల 12-32 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ బ॥ పంచమి
గురువారము

రేషనింగు నిబంధనలు

సివిలు సప్లయిల కమిషనరగు మాస్టర్ మన్‌గారు నిన్న మేయరు పౌరసంఘమునందు ప్రసంగించుచు, చెన్నపట్టణమున ఆహారపదార్థములకు రేషనింగు పద్ధతిని ప్రవేశపెట్టుట అనవసరమనియే దెలిపిరి. మదరాసు గవర్నరును, వారి అడ్వైజరులును ఇంతవరకును గావించుచున్న ప్రకటనల కిది అనుగుణముగనే యున్నది. చెన్నరాష్ట్ర

ఆంధ్రదేశ వార్తలు

బళ్లారి

జూలై 20:-ఆదవానిలో లోగడ ప్రేమా మెడికల్ హాలును పెట్టియుండిన డాక్టరు లక్ష్మీకాంతారావుని బళ్ళారి పోలీసువారు అరెస్టు చేసిరి. బిడిపై కొన్ని నెలలుండి అరెస్టు వారంటుండినదని చెప్పబడుచున్నది. వీరి స్థానం పోలీసు రిమాండులో నున్నారు (స్వ. వి.)

అమలాపురం

జూలై 19:— శ్రీ మధిర కన్నాబాబు సబార్డినేట్ జడ్జి అమలాపురంగారు రాజమండ్రికి బదిలీఅయిన సందర్భమున వారికిన్ని వారిస్థానాన్ని వచ్చిన శ్రీ ఆర్. రాజగోపాలశాస్త్రిగారికిన్ని నిన్న సాయంత్రం బార్ అసోసియేషన్ వారున్నూ, శ్రీ జార్జికాశేషకాక్లీ వారున్నూ అల్పాహారవిందులు గావించిరి. (స్వ. వి.)

నర్సాపురం

జూలై 20:— మొన్న సాయంకాలం నర్సాపురం హరిజన వసతిగృహములో శ్రీ దామెర్ల సూర్యనారాయణగారి అధ్యక్షతను హరిజన హాస్టలు కార్యనిర్వాహకవర్గ సభజరిగెను. 1943-44 సంవత్సరము బడ్జెటు తగితర విషయములు ఆమోదించబడెను.

శ్రీ బి. యస్. మూర్తిగారు మాజీ పార్లమెంటరీ కార్యదర్శి ఆలిపురం క్యాంపు జయిలునుండి విడుదలయి యీ పురమునకి యీ గ్రామం చేరుకున్నారు. (స్వ వి.)

బందరు

జూలై 19:—బెజవాడ పత్రిక ప్రముఖులు శ్రీ అలపాటి కటురిబాబుగారికి రావు బహద్దూరు బిరుదము వచ్చిన సందర్భమున నిన్న సాయంకాలము శ్రీయితులు తటవర్తి నాగభోతరావు, ఉదయగిరి గోపాలకృష్ణయ్యగార్లు బృందావన టాకీహాలులో గొప్ప అల్పాహారవిందు దొడగిరి శ్రీ కూరుంబరావుగారు శ్రీమతి ముటాంగి ప్రసూతి ఆస్పత్రికి రూ 2000/-లును, లక్ష్మీ నరసింహ సోమయాజి ఆర్యవైశ్య సంఘమునకు రు. 1000/-ల విరాళములు నిచ్చిరి. (స్వ. వి.)

కాకినాడ

జూలై 20:— హింయిస్తాను స్కూలు అసోసియేషనువారి క్లబ్బు వార్షికోత్సవము శనివారము సాయంకాలము శ్రీ పైండా వెంకటనారాయణగారి అధ్యక్షత క్రింద జరిగెను. 1943-44 సంవత్సరము యొక్క కార్యనిర్వాహకులుగా నెన్నుకొనబడిరి

శ్రీ టి. జగన్నాథరావు, అధ్యక్షుడు, శ్రీమతి డి. జెస్సీబాయి, ఉపాధ్యక్షురాలు, శ్రీ డి. యమ్. నారాయణరావు, కార్యదర్శి, శ్రీ సి. ఆర్. జాన్, కోశాధికారి. శ్రీ యస్. యస్. మూర్తి, శ్రీమతి పి మనోరమగార్లు కార్యవర్గసభ్యులు. (స్వ. వి.)

పాండూరు

జూలై 20:— ఈ పురమునగల మునిసిపలు రకియోను హైస్కూలు కాంపౌండు వద్దనుండి మరియొక చోటుకుమార్చవు మునిసిపలు అధికారులను కోరుతూ హైస్కూలు కాంపౌండులోనికి పురప్రజలు రేడియో వినడానికి రాకుండా నిషేధించిన హైస్కూలు హెడ్మాష్టరుగారి చర్యను తీవ్రంగా ఖండించుచూ నిన్నటిరోజున జరిగిన పురప్రజల సమావేశములో తీర్మానింపబడెను సభకు శ్రీ నాగాయాగారెడ్డిగారు అధ్యక్షత వహించియుండిరి. తీర్మానము మునిసిపలు అధికారులకు పంపబడెను. (స్వ. వి.)

వెడన దయానందాశ్రమంలో దయానంద ప్రతిమాస్థాపన

బందరు, జూలై 18:— పెడనగ్రామములో శ్రీ పెట్లు వేదయ్యలింగంగారిచే నిర్మింపబడిన మహర్షి దయానంద జ్ఞాపకార్థము నందు శ్రీ మహర్షి దయానంద సరస్వతీస్వాములవారి ప్రతిమా ప్రతిష్ఠాపనము నిన్నటిరోజున శ్రీ పండిత మదనమోహన విద్యాసాగర్ (లాహోరు) గారికి జరుపబడెను. ఉదయమున ప్రతిమ గొప్ప ఊరేగింపుతో ఆశ్రమమునకు తీసుకొనిపోబడెను. శ్రీ పండిత నందులాల్ ఆర్యాగారు హోమములు, వేదపఠనం ప్రాముఖ్యతను గురించి ఉపన్యసించిరి. మధ్యాహ్నము శ్రీ కట్టెగుంట కోటయ్యగారి అధ్యక్షతను బహిరంగ ఆశ్రమ ఆవరణలో జరిగెను. శ్రీ విద్యానంద సరస్వతీస్వాములవారు బ్రహ్మచర్యమునుగురించి విపులముగా ఉపన్యసించిరి. శ్రీ పండిత మదనమోహన విద్యాసాగర్ వైదికాలు శ్రీ స్వాముల శివితాదర్శములనుగురించి ఉపన్యసించిరి. రాత్రి శ్రీ జి. వి. శివయ్యగారిచే రుక్మిణీకళ్యాణము హరికథాకాలక్షేపము చేయబడెను. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ మిడుతూరు ఆదినారాయణయ్యగారు

నెల్లూరు, జూలై 19:— శ్రీ మిడుతూరు ఆదినారాయణయ్యగారు నేడు ఉదయం స్వర్గస్థులైన శ్రీ శ్రీ శ్రీ. వీరి నెల్లూరు మునసిపల్ కౌన్సిలరుగను తరువాత పురపాలక సంఘ అధ్యక్షులుగా యుండిరి కొన్ని సంవత్సరములు నెల్లూరు ఆనరరు మెంబరు మాజస్ట్రేటుగా పనిచేసిరి. (స్వ. వి.)

ఆంధ్రులకు రేడియో స్టేషను

గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ తీర్మానాలు

కార్యవర్గపు ఎన్నికలు

గుంటూరు, జూలై 20:— గుంటూరులో జరిగిన జిల్లా ఆంధ్రమహాసభ సమావేశంలో ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడెను.

శ్రీ కోటూరు లక్ష్మీపతిగారు అధ్యక్షులు. శ్రీయుతులు అరవపల్లి వెంకటరావు పిన్నమనేని సూరయ్య, డా॥ యం. రామరావు ఉపాధ్యక్షులు. ఆదినారాయణగుప్త: కార్యదర్శి.

వై. పుల్లయ్య, చందు శేషయ్య సంయుక్త కార్యదర్శులు. ఘంటా శేషయ్య ట్రెజరరు.

తీర్మానములు

జిల్లా ఆంధ్రమహాసభలో ఈ క్రింది తీర్మానములు గావింపబడెను.

1, అఖిలభారత రేడియోలో ఆంధ్రులకు జరుగుచున్న అన్యాయమును ఖండించుచు ఆంధ్రులకు ప్రత్యేకరేడియో స్టేషనును యివ్వనిలేనియెడల, అంతవరకు ఎక్కువగా తెలుగుప్రోగ్రాములు మద్రాసు రేడియో స్టేషనులో పెట్టవలెనని కోరిరి.

2. ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు రసాయన ఇతరశాస్త్రముల తరగతులు తీసుకొని పల్లినందున ఖండించుచు మరి ఆకాశలగుంటూరుకు తెప్పించవలెనని విశ్వవిద్యాలయమువారిని కోరిరి.

3. గుంటూరులో పెట్టతలపెట్టాలనున్న క్షయమునుగూర్చి నిసేదిక తయారు చేయవలెనని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిని కోరిరి. (స్వ. వి.)

రైలుప్రమాదం - బహిరంగ విచారణ

ఆంధ్రదేశ రైలుప్రయాణికుల సంఘం తీర్మానం

బెజవాడ, జూలై 19:— నిన్నటిరోజున ఆంధ్రదేశ రైలుప్రయాణికుల సంఘ కార్యనిర్వాహకవర్గంవారు డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తిగారి అధ్యక్షతను సమావేశమైరి. సభ్యులకు దక్షిణామూర్తిగారు అల్పాహారవిందు గావించిరి.

అనంతరం కార్యదర్శి డాక్టరు సూర్యదేవర సంజీవరాయుడుగారు ఈనెల 6 వ తేదిన సంతమాగులూరు స్వాములాపురం స్టేషనులమధ్య జరిగిన ప్రమాదమును గురించి మాట్లాడుచూ ప్రమాదంజరిగిన తేది సాయంత్రం తొను బయలుదేరి జిల్లాతిసనియు పరిఅయిన ప్రయాణ సౌకర్యము లేక ఆరోజున అచ్చట చేరలేకపోతిసనియు మరుసటి రోజుకి చేరెనుగాని అచ్చట విచారణజేసి తెలుసుకొనుటకు కూడా వీలులేని పరిస్థితులు వున్నవనియు ఆ చుట్టుపట్ల విచారణ వల్లను, విదంతులవలను రైల్వేవారు ప్రకటించిన దానికన్న చావులు ఎక్కువగా యున్నవని అనుమానించవలసి వస్తుంది గనుక పబ్లికు విచారణ అవసరమని అభిప్రాయం తెలిపిరి.

దానిమీద సభవారు పూర్తివర్షాలు జరిపిన తరువాత గవర్నమెంటువారు వెంటనే బహిరంగ విచారణకు వుద్యోగేతరులు మెజార్టి వుండునట్లుగా కమిటీ నిర్ణయించి విచారణ సలుపవలెనని తీర్మానించిరి. (స్వ. వి.)

జమ్మలమడుగులో ఖైదీల విడుదల-అరెస్టు

జమ్మలమడుగు, జూలై 20:— గత సంవత్సరము నవంబరులో ముద్దనూరునందు జరిగిన టపాసంచుల దోపిడి కేసులో అరెస్టు చేయబడి అప్పటినుండి రిమాండునందుండిన 13 మంది కాంగ్రెసువారులను నిన్నటిదినం జమ్మలమడుగు డిప్యూటి కలెక్టరువారు జిల్లా సెషన్సుజడ్జిగారి వుత్తరువు ప్రకారం మనిసి 1 కి రు 2000/- జామీనుపైన విడుదల గావించిరి.

వెంటనే ప్రొహిబిషన్ పబ్లియిన్సు పెక్టరుగారైన ఎస్. రామయ్యశెట్టిగారు డిజన్వుపోలీసులతో వచ్చి పై పదమూడు మందిలో యేడుమందిని రక్షణచట్టం క్రింద డిటెయిన్ చేసి తిరిగి సబ్ జైలుకు తీసుకొనిపోయిరి. (స్వ. వి.)

వా॥ గో॥ జిల్లా ఆంధ్ర క్రైస్తవ మహాసభ

నర్సాపురం, జూలై 19:— పశ్చిమ గోదావరిజిల్లా ఆంధ్ర క్రిస్టియన్ కాన్ఫరెన్సు యీనెల 27 వ తారీకు న మధ్యాహ్నం 2 గంటలకు నర్సాపురంలో జరుగును.

రెండవరోజు డబ్లియు. డి కోల్ మేన్ గారు అసభకు అధ్యక్షతవహిస్తారు. శ్రీ ఎ. శామ్యుయల్, బి ఏ. గారు అసభను ప్రారంభిస్తారు. (స్వ. వి.)

శ్రీవెంకట పార్వతీశ్వర కవులు

షష్టిపూర్తి మహోత్సవము ఏర్పాటులు

రాజమహేంద్రవరం, జూలై 19:— శ్రీ వెంకట పార్వతీశ్వర కవుల షష్టిపూర్తి మహోత్సవము రాజమహేంద్రవరపట్టణమున నిఖిలాంధ్రావని పక్షమున జరుపుటకు కొందరు సాహిత్యాభిమానులు నిశ్చయించి ఇతర సాహిత్యాభిమానులతో యీ విషయమై సంప్రదించుటకుగాను, జూలై 18 వ తేది సాయంకాలము, ఆంధ్రప్రచారిణీవారి కార్యాలయములో, బహిరంగ సభను పిలిచిరి. ఈ సభకు శ్రీయుత బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షతవహించిరి.

శ్రీ వెంకటపార్వతీశ్వరకవుల షష్టిపూర్తి మహోత్సవమును రాజమహేంద్రవర పట్టణమున వివరాత్రులలో జరుపుటకు సభవారు తీర్మానించిరి. సభలో సన్మానసంఘ వెంకటి ఏర్పాటు చేయబడినది. సన్మాన సంఘమునకు శ్రీ చింతక్రమర్తి లక్ష్మీనరసింహముగారిని అధ్యక్షులుగను, శ్రీయుతులు నిప్పాన అప్పారావు, ఆడేపల్లి లక్ష్మణస్వామిగార్లను ఉపాధ్యక్షులుగను పైడిమర్రి సత్యనారాయణమూర్తి, జనమంచి కామేశ్వరరావుగార్లను కార్యదర్శులుగను, డాక్టరు పాలకోటిపురమూర్తిగారినికోశాధిపతిగను ముత్తంగి జగ్గారావు, కంభంపాటి రామశాస్త్రి, మద్దూరి శివరామకృష్ణయ్య, వెత్సా నాగరాజు, దేవులపల్లి కృష్ణశాస్త్రిగార్లను కార్యనిర్వాహకవర్గ సభ్యులుగను సభవారు ఎన్నుకొనిరి.

శ్రీ వెంకట పార్వతీశ్వర కవుల పద్యకావ్యములను అచ్చువేయించుటకు ఆంధ్రప్రచారిణీ లిమిటెడ్ వారిని కోరదమైనది గణపతి నవరాత్రులలో సన్మాన కార్యక్రమము నిర్ణయించుటకును, బడ్జెటు ఆమోదించుటకును సన్మానసంఘ సాధారణ సమావేశము పిలుచుటకును సభవారు తీర్మానించిరి. (స్వ. వి.)

శ్రీ॥ శ్రీ॥ నాళం రామలింగయ్యగారు

రాజమహేంద్రవరము, జూలై 20:— దానకర్ణులను శ్రీయుత నాళం రామలింగయ్యగారు నిన్న మధ్యాహ్నము వైశ్యసేవాసదనములో 76-వ ఏట చనిపోయిరి. 1920 లో శ్రీ రామలింగయ్యగారు గోదావరీతీరమున వైశ్యసేవాసదనమును స్థాపించి సాలుకు ఐదువేలరూపాయల ఆదాయము వచ్చు భూములను, ఇండ్లను వైశ్యసేవాసదనమునకు శాశ్వతదానమొసగియున్నారు. వైశ్యసేవాసదనము, ఆంధ్రయువకీసంస్కృతి కళాశాలల భవననిర్మాణ నిమిత్తము 50 వేల రూపాయల నిచ్చిరి. స్త్రీలలో విద్యాభివృద్ధి నిమిత్తము వైశ్యసేవాసదన ఉపాంగముగ ఆంధ్రయువతీ సంస్కృతికళాశాలను 1931 లో స్థాపించిరి. ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు, ప్రభుత్వమువారు యీసంస్థకు గౌరవడిగ్రీలు చేసియున్నారు. ఈ సంస్థల నిమిత్తము జిల్లాలో కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకులో 20 వేల రూపాయలను డిపాజిట్టు చేసియున్నారు.

1928 సంవత్సరమున వాయల్పాడులో జరిగిన ఆర్యవైశ్య మహాసభవారు శ్రీ రామలింగయ్యగారికి "దాన కర్ణుడు" అను బిరుదము నొసంగిరి.

శ్రీ రామలింగయ్యగారి భౌతిక శరీరమునకు నిన్న సాయంకాలము ఇన్నిసుపేట శ్మశాన భూమిలో దహన సంస్కారములు జరిగెను. వీరి యెడ తమ గౌరవమును జూపుటకుగాను పలువురు శ్మశాన భూమికి విచ్చేసిరి. వీరి గౌరవార్థము నిన్న సాయంకాలము రాజమండ్రి బజారు మూయబడినది. కాకినాడలో కూడ వీరి మరణ వార్త తెలియగానే వర్తకులు అంగళ్లు మూసిరి. (స్వ. వి.)

ఒక స్త్రీవైద్యోత్సవ నేరారోపణ

పెద్దాపురం, జూలై 19:— లీలాకుమారి పట్నాయిక్ అను నామె యిదివరలో జాతీయ యుద్ధరంగములో లెఫ్టనెంట్‌గా పనిచేయుచుండెను. ఆమెను ఆపనిలోనుండి తొలగించిరి. యిప్పుడు తాను కిరసనాయిల్ కంట్రోలు ఆఫీసరు పదోదాలో వున్నట్లు చెప్పి ప్రజలను మోసగించి ధనము వినియోగించేయుచున్నదనే నేరముక్రింద పోలీసులు అరెస్టుచేసి రిమాండునందుంచిరి.

స్థానిక డిప్యూటి కలక్టరు శ్రీ కృష్ణస్వామిపిళ్లెగారి ఎదుట హాజరుపెట్టగా కేసు విచారణకు వాయిదావేసినారు. (స్వ. వి.)

అనంతపురమునకు రేషనింగు

మదనపల్లిలో బియ్యానికి ఇబ్బంది

(మా విలేఖరులవద్దనుండి)

అనంతపురం, జూలై 21:— అనంతపురంలో ఈనెల 25 వ తేదీ నుండి ఆహారధాన్యము క్రమముగా పంచిపెట్టుటకు నిన్న కలెక్టరాఫీసులో జరిగిన సమావేశములో తీర్మానించినట్లు తెలిసినది. కలెక్టరుగారి పర్సనల్ అసిస్టెంటు జనాబ్ సయ్యద్ అహ్మద్‌గారు అధ్యక్షతవహించిరి. కో-ఆపరేటివ్ స్టోర్సు అధికారులను రెవిన్యూ అధికారులను సమావేశమైరి

ధాన్యం పంచుటకు ఒక్కో పదకొండు షాపులు ఆయా ప్రదేశములవారికి అనుకూలముగా ఏర్పరచబడునట. ఈ డిపోలకు హోల్‌సేల్ కో-ఆపరేటివు స్టోర్సు ఇతరులకు వ్యాపారులద్వారా ధాన్యము సప్లయి చేయబడును. ఈ డిపోలు గాక గవర్నమెంటు ఉద్యోగుల సహకార సంఘము, పోలీసు ఉద్యోగుల సంఘము మొదలగు కొన్ని స్టోర్సుకూడా ధాన్యము అమ్ముచుండును.

గత ఆదివారము నాడు పట్టణములోనున్న ప్రతి కుటుంబములోనూ గల జనసంఖ్య చిన్నా, పెద్ద- ఇంటింటిలోని ధాన్యపు నిలవలు, బియ్యము లేకున్నచో వాటికి ఘారుగా కుటుంబమువారు రుపయోగించు ఇతరధాన్యము మొదలగు వివరము లన్నియు అధికారులు సేకరించియున్నారు.

బళ్లారిలో రేషనింగు

బళ్లారి, జులయి 20:— రాబోయే నెలనుండియా జిల్లాలో రేషనింగు అమలులోనికి వచ్చునని యు, 30,000 రేషన్ కార్డులచ్చు అనుచున్నవనియు తెలియచున్నది. బళ్లారికిచ్చెడి బియ్యం ప్రజారోగ్యమునకు భంగకరమని లోగడ జెనవాడి అధికారులకు హెచ్చరింప బడెననియు యీ మార్పు వచ్చెడి సప్లయి మంచి విధముగా నుండునని యు తెలియుచున్నది.

మదనపల్లిలో బియ్యానికి ఇబ్బంది

మదనపల్లి, జూలై 20:— మదనపల్లిలో ఇరువల బియ్యం అమ్మకము ఒక తాలూకా ఆఫీసు ఆవరణములో మాత్రం జరుగుతూఉంది. దీని మూలమున మదనపల్లి పట్టణవాసులూ చుట్టుముట్టుపల్లెవారూ తండోపతండములుగవచ్చి బ్రోను అవుతున్నారు. తిలకొక రూపాయిమాత్రం బియ్యం యిస్తారు. హోల్‌శ్లవారూ, కొందఱు వ్యాపారులూ తమకు చేతిచైవంతి కలుకూ బియ్యం లెప్పించుకుంటూఉన్నారు. కొంతమంది కొనేలచేతికి డబ్బుయిచ్చి చాకచేత సుమారు రు 15, 20 ల కలుకు బియ్యం లెప్పించుకోవడము జరుగుతూఉంది. రూపాయి బియ్యానికి ఒకఅణా యిస్తే కొంతమంది తెచ్చియిస్తూ ఉన్నారు. ఇలా జగడము మూలాన గౌరవనీయులైనవారికి ఒక సెంజకూడా లభించడంలేదు. వారు మరల బజార్లో ఎక్కువ ఖరీదుపెట్టి కొనుక్కొవలసివస్తూఉంది.

కూరగాయలు

మదనపల్లిలో మామూలుగ ఈ ఋతువులో సమృద్ధిగ లభిస్తూఉండిన కూరగాయలు యిప్పుడు లభించడంలేదు. ఉన్నవానిని చాలా విపరీతమైనధరలకు అమ్ముతున్నారు. ఇంగ్లీషుపంకం కూరగాయలు లేనే లేవు బంగాళాదుంపలు పౌండు 1-కి రు. 1 ప్రకారం అమ్ముచున్నారు.

విత్తనాలకు అప్పులు

మదనపల్లియిలాకా రైతులకు వ్యవసాయ శాఖతరఫున సుమారు 5,000 రూపాయల బరీదుగల ధాన్యపు విత్తనాలు అప్పుగ యీ బడినవని డిమాండ్ స్ట్రైటుగారు తెలియజేసిరి.

కడపకు స్టాండర్డు గుడ్డ

కడప, జులయి 20:— మిల్లులలో తయారగు స్టాండర్డు వస్త్రములు కడపటవునులో ప్రజలకు విక్రయించుటకు కడపజిల్లా కోఆపరేటివు కేంద్ర స్టోర్సువారు జిల్లా కలెక్టరుగారి లయిసెన్సుపై నూడు డిపోలు వివిధస్థలములలో పెట్టి విక్రయించుటకు ఏర్పాటు చేయుచున్నారు. వంటచెరుకులు కూడ ఎక్కువ ధరకు వర్తకులు విక్రయించుచుండుటచే, జిల్లా కోఆపరేటివు స్టోర్సువారు వంటచెరుకులను కూడ విక్రయించుటకు తగు ఏర్పాట్లు గావించుచున్నారు.

నిడుబ్రోలులో కిరసనాయిలు రేషనింగు

నిడుబ్రోలు, జూలై 20:— పొన్నూరు నిడుబ్రోలులో కిరసనాయిలు రేషనింగు పద్ధతి అమలులోపెట్టుటకు పంచాయతీబోర్డులవారిని వెంటనే లెక్కలు తయారుచేయవలయునని అధికారులు కోరగా మీద బోర్డులవారు లెక్కలుతయారుచేయుచున్నారు.

ఆగస్టు 1 వ తేదినుంచి రేషనింగుపద్ధతి అమలు జరుపుదురని తెలియుచున్నది.

సంపాదకీయ లేఖ

పశువులవిక్రయం రైతుకు అనర్థదాయకం

ఆంధ్రపత్రికాసంపాదకులకు,

అయ్యా,

ఆంధ్రదేశంలో, యీమధ్య పశువులకి పెద్దసంతలు, గురకలు వచ్చి చాల పశువులు నష్టమైపోయినవి. ఉన్న వ్యవసాయాన్ని చేసుకోవటానికేతగినపశువులు లేకపోవటం, ఈనాడు కొత్తగా బంజరుభూములు పొరంబోకులు పండించాలసిన బాధ్యత రైతుమీద పడటంవలన రైతులు వ్యవసాయమునకు తగినన్ని పశువులు లేక యిబ్బందిపడుచున్నారు. గోరుచుట్టుమీద రోకలిబొన్నట్లు యీసమయములోనే పల్లెటూళ్ల వెంట దళారులు బయలుదేరి రైతులకు డబ్బు ఎరజెట్టి పశువులను సుంజుకెళ్లుచున్నారు ఈనాడు ఆంధ్రదేశంలో ఏపల్లెదూచినా ఈ దళారిగుంపులుమయమై పోయింది. ఏరోడ్డు మీద జూచినా మంచిరకము కోడెగిత్తలు, ఎద్దులు ప్రవాహంగా పోతున్నవి. ఇదివరకు నూరురూపాయల ఎద్దువిలువను యీనాడు దళారులు మూడువందలదాక పెంచారు. ఈ డబ్బు ఎర రైతులను బాగా మోసగిస్తుంది. డబ్బుఆశతో గొడ్డు నమ్ముకొని దళారివాడికి తోలిపెట్టి తిరిగి యింటికివచ్చి బావురుమంటున్న దొడ్డినిజూచుకొని, ఉసూరుమంటున్న రైతులను నేను స్వయంగా చాలమందిని జూచాను. ఈలాగు పశువుల నమ్ముకొన్న డబ్బుతో భూములకు ఎరువులను కొనుకోవటానికి వాడుకొనే అవసరముగూడ రైతులకు లేకపోలేదు. ప్రభుత్వమువారు ఎరువులకై యిస్తున్న అప్పులు రైతుల కేమాత్రము చాలటము లేదనటానికి యిదియొక నిదర్శనం.

మదరాసు రాష్ట్రమునుండి, యితర రాష్ట్రాలకు పశువులు ప్రభుత్వఆజ్ఞ లేకుండ పోకూడదని ప్రభుత్వం ఉత్తరువు ఏమైనదో తెలియటములేదు.

రైతులు యిప్పటికైనా పశువులను తేగనమ్ముకోవటం, లేమ గొయ్యి తామే త్రవ్వుకోవటమని గుర్తించాలి. ప్రభుత్వము యీ విషయంలో ఉదాసీనత చూపెట్టక తగిన దర్యాప్తుచేసి, ఒక జిల్లానుండి మరియొక జిల్లాకు, పశువులు పోకుండ కంట్రోలు పెట్టాలి. లేకపోతే పశుసంపద రైతుకు విలువలేనిదగును. ఇట్లు

ఆలపాటి సూర్యనారాయణ,

కార్యదర్శి, గుంటూరుజిల్లా రైతుసంఘము.

సంతాన ఋతు నివారణకు 'దంపతి-సఖి' కాశ్మీరవిశేషాలకు రు 4/4. తాత్కాలికం రు 1/8. స్త్రీవం, ముఖ్యనపుంసకం—'యుంబకి-కేసరి' యుంతకాలం నుండైనా, ఏ కారణంవల్లనైనా పోయినపోయిన ఋతుస్రావాన్ని 24 గంటలలో చేకూరుస్తుంది రు. 2/12, పరీక్షకుడా చేయబడును. వి. పి. అ. 12 అదనం.

పత్తువ 'మదన విలాస రసాయన' గొప్పదైన బలము, శక్తిప్రదము, రతిక్రీడా శక్తి రక్షిస్తుంది. రు. 2/8, వి. పి. అ. 12 అదనం.

Kaviraj. M. KAVYATIRTHA (A. P.)
70, Cornwallis St., Calcutta.
పార్టీలు: మల్టన్ అండ్ మల్లర్ 1/157 బ్రాడ్వే, మద్రాసు.

శ్రీ హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నెరుపునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి
ధన్వంతరి
మంచి బలమును కలుగజేయును
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

రూ. 1,000 లు పందెం
అద్భుతమైన పరిశోధన
మాడిక్ ఉంగరం
మాడిక్, కనిష్టవిద్యనూలంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ శేషి పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలో జయంపొందక, మితిలేనిధనం ఆర్జించగలుగుతారు. వేయేల ఈ ఉంగరం మీకు అంగరక్ష. వెల రు 1-15-0 లు పోస్టేజీతో. గుణంలేదని ఋజువైతే వెల వాపసు. 2 (2-80)
SHRI RATNAGIRI SWAMI,
P.B. No.282, (A.P.M.) LAHORE.

మా ఫ్రెంచి ఆర్టు ఫోటోలు చూచినగాని మీరు ఆధునిక పురుషులు కాలేరు
వెల 100 రూ. 20/-లు
20 రూ. 5/-లు.
పోస్టేజి, స్యాకింగులపట్టీరు 0-8-0 ల స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.
F-1(2-85)
FEDERAL INDUSTRIES,
P. B. 330, Lahore.

నిక్సాల్
డాక్టర్లు ఆమోదించిన టానిక్కు
స్త్రీ పురుషులను ఆరోగ్యంగాను, బలంగాను వుంచుతుంది.
ఇది బలహీనత, నపుంసకత్వములను పోగొట్టి సంసార సౌఖ్యము కలుగును. ఎంతో మాత్రము హానిచేయదు. అన్ని ఋతువులలోను సేవించవచ్చును. యితర సామాన్య బలవర్ధక టానికులకు వలె జీర్ణకోశాన్ని పాడుచేయదు. సాధారణంగా మూడువారాలలో అద్భుత ఫలాలనిచ్చును. మీరేమానండి. పెద్దసైజు రు. 8/- చిన్నసైజు రు. 3/4/- పురుషుల మందు వెండి పూత, స్త్రీలమందు బంగారుపూత పూయబడినది. సోల్ ఏజెంట్లు:
NASH & ELLIS,
(3) Prospect Chambers annexe
Fort, Bombay.

గనోక్వెల్
అన్ని నెగలకు
అన్ని చోట్ల దొరకును.

వేదీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0
ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృతి, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, వెనుకటనవనున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పదోషములు నివారణలు నవీనవైద్యక్రమతేనూ ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మని కూర్చక పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపుచో వెల కార్డీలు తేమే భరించి పుస్తకము పంపబడును. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాయండి.

కావలివాళ్లు

కాన్వాయి దళము ముందుకు పోతూ ఉంటే మిత్రమండలివారి యుద్ధనౌకలు శత్రునౌకలూ, విమానాలూ, సబ్మరీనులూ రాకుండా చూస్తూ ఉంటవి. అదే మన సముద్ర మార్గాలకు కావలి. అవి మన దేశానికి అంతులేని యుద్ధ సామగ్రిని క్షేమంగా చేర్చుతవి.

మనముకూడా కావలివాళ్లమే. ప్రబల అంతరంగిక శత్రువైన దుర్వ్యయాన్ని మనం కనిపెట్టి ఉండాలి. మనము బజారులోకానే ప్రతివస్తువూ యుద్ధసామగ్రే. గుడ్డా, రంగులూ, చేపలూ, కొయ్యా, లోహాలు—ఇవన్నీయుద్ధానికి విస్తారంగా కావలిసినవే. శత్రువులు మన సప్లయి నాళములను ముంచగలిగినట్టే, వస్తు దుర్వ్యయంకూడా మనయుద్ధ ప్రయత్నాన్ని ముంచగలదు.

మనమేమాత్రము దుర్వ్యయం చేయరాదు. జీవనావసరములైనవాటిని మాత్రమే కొనాలి. మరిమనము నిలువచేసేదల్చు?—అతి క్షేమకరమైన పెట్టు బడి ద్వారా, దాని చేతకూడా యుద్ధంచేయింతాము.

డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికేట్లు
...రేక డిఫెన్స్ లోన్స్
తప్పక మరేమైనా కానేముందు — కొంచెం యోచించండి.
సర్టిఫికేట్లు మీ సమీపంలో ఉన్న పోస్టాఫీసులో దొరుకును. రూ. 10 ల మీద పదిసంవత్సరాలలో రు. 3/9 ల లాభము.
C. P. U. 31 TG.



మెనోస్ సర్వ సమస్త రోగములు. ఋతుప్రారంభ వికారమంతయు నివిచిపోయినా, రు 5 లు
ఆలోచనకొస్తుంది. ఖరీదు 2/8.ఓ.ఓ.11 అ. ఇంజెక్షనులో
ప్రాయము. ఖరీదులకు వి.పి.పి. అంగీకరింపబడును.
Dr. U. N. CHAKRAVORTY, (A. P. 1)
126/2, Hazra Rd., Kalighat
ఫార్మిలు — ఆప్టా అండ్ కో, మెడిక్లినిక్, కలకత్తా.
పారి అండ్ కం, 93 సైదాపేటరోడు, మద్రాసు.

ఉ చి త ము
నెలకు రు 7|0 లు గడించుకొనండి
అందులోను, కాంతి, కళలలోను అసలు బంగారంవలె నుండు మార్టర్లింగ్ న్యూ గోల్డ్ ఆభరణాలు అమ్ముచు ప్రతినెల మీరు చాలా డబ్బు సంపాదించు కొనగలరు.
ఒక మెడగొలుసు, ఒకజత గుండీలు, ఒక జత చెవిపోగులు, ఒకజత గాజులు, ఒక బొంబాయి ఫ్యాషను ఉంగరము నల శాంపిలు సెట్టు శాంపిలుగా పంపబడును. 1 (2-109)
ఏజన్సీవరతులు క్యాటలాగు ఉచితము.
STERLING NEW GOLD CO.,
(A. P. M.) P. B. 262 Lahore.

ఆ యు ర్వే ద శి క్ష
A Text Book of Ayurveda.
సంపాదకులు:
భిషగ్రత్న డా॥ ఆదిగంటి లక్ష్మీపతి,
బి. ఎ. ఎం. బి. సి. యు.,
పరిమాణము 4000 పుటలకు మించియుండును. 8 సంపుటములు. 1. సూత్రస్థానము, 2. పూర్వస్థానము, 3. ఆరోగ్యస్థానము, 4. శారీరస్థానము, 5. చికిత్సాస్థానము, 6. శల్యశాలాక్యస్థానము, 7. ప్రసూతిస్థానము - సుత్తము 15 సర్వంగములు గలది.
చందాదారులగుటకు అడ్వాన్సుగా రు॥ లు పంపనలేదు. చందా వివరములు - చందాదార్లకు పోస్టుఖర్చులతో సహా 100 పుటలకు రు. 1/-. ఇతరులకు పోస్టుఖర్చులు గాక 100 పుటలకు రు. 1/4/-
ఒక్కొక్క 100 పుటలు తయారుకాగానే వి.పి.గా పంపబడును. ఆఖరు సంపుటమునకు రు 5 లు, మనహాయించి బాకీకి వి. పి. గా పంపబడును. 285 పుటలుగల భారతీయవిజ్ఞానము సిద్ధముగా వున్నది. వెంటనే చందాదారులకు రు 2 లకు వి.పి.గా పంపబడును. ఇతరులకు రు 2/8/-లకు వి. పి. గా పంపబడును. కొద్దిప్రతులే అచ్చువేయుచున్నందున వెంటనే రు 5/- పంపి చందాదార్లుగా చేరవలెను.
సంపాదకులు,
ఆయుర్వేదశిక్ష,
సర్కస్ మైదానం, గవర్నరుపేట, చెన్నపురి.

పత్తి ఆటలు
నేత్రసూత్రపు
పోనియము
పని,
ఆటలవల్ల
నీరసిస్తున్న సత్తువను
పునరుజ్జీవింప జేయగలదు.
మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దగువ అడ్రసుకు వ్రాయబడు.
పరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హెడ్డాఫీస్, సేలం.
MACK-II T4

కాశ్మీర్
దగ్గులమోహనివారిణి

నగరంలో ఆహారసమస్య

మదరాసు సివికు అసోసియేషనులో చర్చ

ప్రభుత్వ సరఫరా యేర్పాటులు విమర్శ

మదరాసు, జూలై 22:—

మదరాసు మేయరుగారు యేర్పాటు చేసిన సివికు అసోసియేషను బహిరంగసభయందు నిన్నసాయంకాలం ప్రభుత్వంవారి బియ్యం సరఫరా యేర్పాటులు తీవ్రముగ విమర్శింపబడెను. మేయరు అధ్యక్షతను అంగీకరించి సివిలుసప్లయిసు కమిషనరు సి. మూర్తిగారు సభకు వచ్చిరి. కలక్టరు భాస్కరరావుగారుమాత్రము సభకు వచ్చిరి. సభను ప్రారంభించుచు మేయరు తొలి బియ్యం మదబ్యార్లుగారు నగరంలో బియ్యం పరిస్థితులను తెలియబరచుచు పంపకం విధానం సంతృప్తికరంగా లేదనిరి. ఇండియా ప్రభుత్వ సలహాదారగు కిర్బీగారు ఇంగ్లాండులో బ్రెడు రేషనింగు జరుగ లేదని చెప్పిరనియు, అందుచే ఇండియాలో బియ్యం రేషనింగుకూడ అవసరముండదని తన అభిప్రాయమనిరి. ఒకేరకం బియ్యం పేరుపేరు దుకాణములందు పేరుపేరు ధరలకు విక్రయించుట భ్యాగ్యం కాదనియు, పైగా యిపుడు అధికారులు విడుదలచేసిన బియ్యం మంచివికావనియు కొన్ని చాలు నాసన వేస్తున్నవనియు, యీమాదిరిచే ఎట్లి కాలం యిచ్చినచో తమ కార్యాలేమను హెల్త్ఆఫీసుకు పని ఎక్కువకునవనియు, చెప్పిరి. ఫెయిరు ప్రైసు దుకాణాలపద్ధతి విఫలమైనది వాటిని ఎత్తేసి టోకువ్యాపారస్తులు మధ్యవర్తులను తప్పించి ప్రభుత్వంవారే సరకంతా సేకరించి చిల్లర వ్యాపారస్తులు టి. యు. సి. ఎస్. ద్వారా విక్రయింపజేయాలనిరి. బియ్యం సప్లయి లేకపోవదనియు, బెజవాడ రామచంద్రారెడ్డిగారు, వ్యవసాయ సంఘాధ్యక్షులు నెల్లూరులో తగినంత సరకున్నదని బహిరంగ సభలో తెలిపిరనియు, ప్రభుత్వము వారు వానిని తెప్పించ లేకుండా ఉన్నారనియు, నుడివిరి. రేషనింగువలన చాలా యిబ్బందు లుండును కనుక, అది అమలు జరుపకుండా సరిసమానముగ పంపకం చేయుంటయు మంచిదనిరి.

చర్చ

జి. కల్వపతి శెట్టిగారు, బియ్యంలేక పేదజనులు పడుచున్న కష్టాలను వివరించిరి.

కలెక్టరుకి అనేకం పనులుండును. వారికి యీ బియ్యం పంపకం పని ఒప్పగించుట సబబుకాదనియు, రాష్ట్రములో పూర్తిగ స్వేచ్ఛా వ్యాపారమయినా అసలు జరపాలి, లేదా పూర్తి కంట్రోలయినా కలిగి యుండాలి కాని, యీ మధ్య పద్ధతి పనికి రాదనిరి. మదరాసు కొరకు యీ బియ్యం కొన్నపుడు ఉద్యోగులు మునిసిపాలిటీవారి కొనరాదాయనిరి.

దొడ్ల రామయ్యగారు, స్వంతభూములండి బియ్యం తెప్పించుకొనుటకు పెర్మిషులు ఆలస్యంగా వస్తున్నవనియు, ఆ ఆలస్యం తొలగించి, నెలనెలకు క్రొత్త పెర్మిటు తీసుకోవలసిన చికాకులేకుండా చేయాలని అధికారులకు సూచించిరి.

ఎం. ఎస్. సుబ్రహ్మణ్యరు గారు అరవంలో ఘాటయిన ఉపన్యాసం చేసి, ప్రస్తుతం అధికారులు కొందరికి మంచి బియ్యం యిచ్చి, యితరులకు శత్రుబియ్యం యిచ్చు పద్ధతిని తీవ్రముగ విమర్శించిరి. చిలుకు ప్రజల సౌకర్యాలను ప్రభుత్వంవారు మసిస్తున్నట్లులేరు. పెద్ద పెద్ద వ్యాపారస్తులు, కేంద్రప్రభుత్వంలోనే పలుకుబడికలగారు, కంట్రోలు ధర 18 ఉండగా 25 రూ॥ వ బస్తాలు కొని దాచుతూ పుంటే, కంట్రోలు పద్ధతి గుడ్డలమీదట్లా కాదా అని అడిగిరి. ఉన్న పంటలంతో బలవంతంగా ప్రభుత్వంవారు తీసుకొనగలైనా ప్రజలకు తిండి లభించేటట్లు చూడాలనిరి.

డా॥ బి. వి. నారాయణస్వామినాయుడుగారు గ్రేయిను పర్చేజింగు ఆఫీసరులకు తోడ్పడుటకు అధికారేతర సంఘాలు నియమించాలనిరి. మధ్యతరగతివారట్టే యిబ్బందిపడలేదనిరి. రెండు మూడు నెలల సరుకేనా ప్రభుత్వంవారు నిలువరేసి యుంచాలనిరి.

కమిషనరుగారి సమాధానం

మాస్టరుమనగారు బరులు చెప్పుచు మదరాసు బియ్యంలేని జిల్లాలు పెక్కింటిలో ఒకటనియు, తాను రాష్ట్రం అంటే సప్లయికి బాధ్యుడననియు, రాష్ట్రంలో వచ్చే పంటకాలం వరకు పరిపోయినంత సరకు ఉన్నదనియు చెప్పిరి. కాని కయితులు సరకు దాచేస్తున్నారు. అది తెప్పించుట కష్టంగానుంది. రైలుకంపెనీవారు రవాణా సౌకర్యాలు యిస్తునేవున్నారు. ఇపుడు వస్తున్న సరకు బాగులేనిమాట నిజమే. కాని పై జిల్లాలలో యీ సరకు కొనే గ్రేయిను పర్చేజింగు ఆఫీసరులు దినానికి 7000 టన్నులు కొనాలి. కనుక అన్నిబస్తాలు తణికీచేయలేరు. అధికారేతర సంఘాలను అక్కడ నియమిస్తే మదరాసునకు మంచిసరకు పంపాలను అభిలాష వారికి ఉండకపోవచ్చును. కనుక పుడు ఇన్స్పెక్టరులను, కొన్ని సరకును తణికీచేసే ఉద్యోగులను ప్రభుత్వంవారు నియమింపవలచిరి. ప్రజలు యిదివరకు అలవాటుపడ్డ బియ్యమే కావాలంటే దొరకకపోయినా కాని, యేదోరకం బియ్యం దొరక్కపోవు. మదరాసులో గూడ బియ్యం తగినంత ఉన్నాయి. రేషనింగు యింకా నిశ్చయించలేదు. కాని రేషనింగు అమలు జరిగినాక ఎవరికెంత కావాలో అంతే ఒసంగబడునని.

కె. వెంకటస్వామినాయుడుగారు తమకే యిరవయిచోట్లకు మనుష్యులను పంపితే గాని ఒకదినానికి బియ్యందొరకుట లేదనియు, కలక్టరుగారు యీ సభ్యుల సలహాలు వినవలసిందనియు, యిదివరకు కలక్టరుగ నుండిన మూరిసుగారు వచ్చి యీ సంఘ సహాయమును బడయుచుండిరనియు చెప్పిరి. రేషనింగు అమలుజరుగుటే మంచిదనిరి.

ట్రిప్లికేను కో-ఆపరేటివు సొసయిటీ తరపున బాలసుందరం చెందల్యారుగారు మాట్లాడుచు, నెల్లూరులో తమ ఏజెంట్లున్న వారు ప్రభుత్వోద్యోగుల అనుమతిపైని వారిద్వారానే సరకు కొనాలని విధించబడుటచే, తమకు సరకు దొరకుటలేదనియు, నెలకు 1,000 టన్నుల రూ॥ అనుమతించినా, జూను ఆఖరికి 3,600 టన్నులు రావలసియున్నదనియు చెప్పిరి. ఇపుడు తమస్టోరులో అమ్ముతున్న సరకు మదరాసు టోకువ్యాపారస్థులవద్ద లున్నపరకనిరి.

టి. చంగల్వరాయనుగారు, బదేళ్ళ వరకు పాలాలన్ని ప్రభుత్వంవారే కొలు తీసుకొని ధాన్యం పండించి, పూలింగుపిష్టము అమలు జరిపి, జి. పి. ఒ. లను రద్దుచేయాలని క్రొత్త విధానం సూచించిరి.

పి. ఎస్. భాష్యంశెట్టిగారు, టోకు వ్యాపారస్థులవద్ద మంచి సరకు ఉన్నప్పటికి ప్రభుత్వంవారి అనుమతి లేనందున అమ్ముటకు వీలులేక, ప్రజలు యీ చెడ్డసరకు తినవలసివస్తున్నదనిరి.

ఈ సభలో సూచనలన్ని కార్యనిర్వాహకవర్గమునకు తెలియజేసెదమని మేయరుగారనిరి.

మదరాసు రేషనింగు ఆర్డరు

అమలుజరిగే తేదీ మున్ముందు ప్రకటింపబడును

మదరాసు, జూలయి 21:—

1943 మదరాసు రేషనింగు ఆర్డరును యీ వారం గజిటులో ప్రభుత్వంవారు ప్రకటించిరి. ఇది రాష్ట్రమంతకు వర్తించును. కాని ఏ ప్రాంతంలో ఎప్పటినుండి అమలు జరుగునో ప్రభుత్వంవారు అప్పుడప్పుడు ప్రకటించుచుందురు.

ప్రత్యేక ప్రాంతంలో సివిలు సప్లయిసు కమిషనరు అధికారమిచ్చు టోకు వ్యాపారస్తులు చిల్లరవ్యాపారస్తులు మాత్రమే రేషను చేయబడిన సరకు రేషనుకార్డు చూపించేవారికి విక్రయించవలెను. రేషనింగు అమలుజరిగిన తరువాతి యితరు లెవ్వరు యీ సరకును విక్రయింపరాదు.

అధికారం పొందిన టోకు వ్యాపారస్తులు, చిల్లర వ్యాపారస్తునికి మాత్రమే సరకు సప్లయిచేయాలి. ఆ చిల్లర వ్యాపారస్తుడు యింట్లో యజమానుల స్వంత ఉపయోగానికే యివ్వాలి. వారును వారింటికొరకే కొనాలి. న్యాయప్రకారం యిట్లా తెచ్చుకున్న సరకు గృహస్థులు వారిబంధువులకు యిచ్చుకోవచ్చు. వేరొకసరకునకు బదులుగా యీ సరకు యివ్వరాదు. కాని వ్యాపారం చేయరాదు.

రేషను చేయబడిన సరకు రేషనుకార్డు చూపితేనే, అందులో పేర్కొనబడిన కొలతకే లభించును. రేషనుకార్డుపై గృహస్థు కాని, వారింటిలో పెద్దలింకెవరయినా గాని సంతకం చేయాలి.

సివిలు సప్లయిసు కమిషనరుగాని అతని అనుమతి పొందిన ఉద్యోగి గాని, రేషనింగు కార్డులో మార్పులు చేయవచ్చును, లేదా రద్దు చేయవచ్చు. రద్దయినకార్డు వాపసు చేయాలి.

ఉద్యోగులు ఇండ్లలోనికిపోయి మర్యాదగా అవసరమైన ప్రశ్నలు వేయుటకు అధికారం ఉండును. వారికి జబాబుగ సత్యం చెప్పాలి. కన రేషనుకార్డు యింకొకరికి మార్చరాదు.

అధికారంపొందిన టోకు వ్యాపారస్తులు చిల్లరవ్యాపారస్తులు ఎస్టాబ్లిషుమెంటు (హోటల్సు క్లబ్బులు మున్నగునవి.) కోరబడినపుడు రేషను కార్డులు ధృవపత్రాల బాకులుచేసి అవసరమగు సమాచారం తెలుపవలెను.

సివిలు సప్లయిసు కమిషనరు రేషను కార్డులులేకుండా పంపకం చేయమని కొన్ని సందర్భాలలో ఉత్తరువు చేయవచ్చును కొందరు వ్యక్తులను యీ ఉత్తరువునుండి రాష్ట్రప్రభుత్వంవారుమినహాయించవచ్చును.

శ్రీ బి. అనంతాచారిగారి వెరోలు

సూర్యాపేట, జులయి 20:—

పెరోలుపై వచ్చియుండిన స్థానిక వ్యాయవాదియగు శ్రీ బి. అనంతాచారిగారు సూర్యాపేటలకు వేలూరునకు వెళ్లిరి.

(స్వ. వి.)

రిఫర్డు ట్రయిల్:

బాలునికి నాభిపెట్టి చంపిన నేరం

అప్పీలులో పంగాయులు నిర్దోషులని తీర్పు

(న్యా॥ వార్డ్సుగారు, న్యా॥ పసాబుద్దీన్)

చెన్నపురి, జులై 20:—

గుంటూరు జిల్లా సెషన్సు జడ్జిచే హత్యాపరాధమునకు ఉరిశిక్ష విధింపబడిన నిడమానూరు వాస్తవ్యులు కాకుమాని సుబ్బయ్య రిఫర్డుట్రయిలులో న్యాయస్థానులు ముద్దాయిల నిర్దోషులుగ యెంచి విడిచిపుచ్చిరి.

కేసు వివరము లిది. 1942 జనవరి నెలలో ఒంగోలుతాలూకా నిడమానూరు గ్రామంలో నాగేంద్ర బాలుని అతని పదితి సోదరుడైన కాకుమాని సుబ్బయ్య, వెంచమ్మ అను కమ్మకులస్త్రీ సహాయముతో నాభిని బెల్లంతో కలిపి ఇచ్చి చంపినారని ప్రాసిక్యూషనువారి అభియోగమైయున్నది. హత్యకు కారణము సివిల్ లిటిగేషను అని తెలుపబడెను. జిల్లా సెషన్సుజడ్జి కేసును విచారించి ముద్దాయిల దోషులని నిర్ణయించి సుబ్బయ్యకు ఉరిశిక్షను అతనికి తోడ్పడిన వెంచమ్మకు ద్వీపాంతరవాసశిక్షను విధించిరి.

దానిపై ముద్దాయిలు హైకోర్టుకు అప్పీలును చేసిరి. ముద్దాయిలే పిల్లవానికి నాభి పెట్టారని తెలుపుటకు ప్రత్యేకసాక్ష్యము లేదనియు, అందువల్లనే పిల్లవాడు చనిపోయినాడనిరుజువుగాలేదనియు అభిప్రాయపడుచు ముద్దాయిలను నిర్దోషులుగ యెంచి ఉరిశిక్షను, ద్వీపాంతరవాసశిక్షను రద్దు చేయుచూ న్యాయమూర్తులు ఉత్తర్వులిచ్చిరి.

శ్రీ వి. వి. శ్రీనివాస అయ్యంగార్, శ్రీ నేతి సుబ్రహ్మణ్యంగారలు ముద్దాయిల తరపున, పబ్లిక్ ప్రాసిక్యూటరుకు గాను ఎస్. సోమసుందరం క్రాకా తరపున వాదించారు.

తణఖాలపై అడ్వాన్సుల

ఇండియా ప్రభుత్వంవారికి కలకత్తా ఛేంబరుల తంతివార్త

కలకత్తా, జూలై 19:—

ప్రజలందరూకాని ప్రజలలో కొన్ని తెగలవారుకాని కొన్ని విభాగములైన వ్యాపారములలో సదరు వ్యాపారుల సరకులు తణఖాలు (సెక్యూరిటీ)మీద ధనమును ముందుగా (అడ్వాన్సు)గా యియ్యగూడదని ఉత్తరవు చేసేందుకు యిండియా ప్రభుత్వమునకు అధికారములిస్తూ డి. ర. చట్టం కింద కొత్తగా వక నిబంధన చేయబడెను దీనివల్ల యిండియాలో వాణిజ్య వ్యాపారులకున్న ఆర్థిక కట్టుబాటు కంతటికిన్నీ కూడా అధికమైన నష్టం కలగడానికి అవకాశంవుంది. వాణిజ్య వ్యాపారాలకు తణఖా మీద ముందుగా ధనము నియ్యడం (క్రెడిటు) పద్ధతి మీదనే ముఖ్యంగా ఆధారపడి వున్నాయి. అలాంగాలు నేమనగా ఛేంబరు ఇండియన ఛేంబరు, ముస్లిం ఛేంబరు, మార్వారీకామర్సు ఛేంబరు యీ నాలుగు సంస్థల కార్యసంఘములవారన్ను కలిసి ఇండియా ప్రభుత్వంవారికి ఒక తంతివార్తను పంపారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూలై 22:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం		
,, ,, ,,	84-8-0	84-12-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాపులేదు
ఎక్స్‌పెల్లర్	148-0-0	150-0-0
తెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		16-0-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం		195-0-0
వత్తిగింజలు		
కాన్పూరు	43-14-3	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 22:— 1-0 గం.

సవరను 1-కి	(టోకు ధర)	50-8-0
సవరను 1-కి	(చిల్లర ధర)	50-12-0
పెట్లా బంగారు	(తులం)	71-0-0
గోల్డు మూసా తులము 1-కి		70-0-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	105 8-0
వెండి తులం 1-కి		1-1 8

ధాన్యపు ధరలు

మద్రాసు, జూలై 22:—

కందిపప్పు (ఆగ్రా)	195	స్టాకులేదు
పంజాబు సెనగలు	205 37-8-9	38-0-9
,, సెనగపప్పు	205 41-0-9	41-8-9
హిందుస్తాన్ సెనగలు	205	స్టాకులేదు
,, సెనగపప్పు	205	,,
పశాణి	(205 పౌ॥)	30-8-9
కందులు	(200 పౌ॥)	30-8-9 31-0-9
ఉద్దులు	(225 పౌ॥)	31-8-9 32-0-9

మదరాసు రేడియో

(24-7-1943 శనివారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం:

7-30 గం. స్వాగతం. 7.40 గం. రికార్డులు. 7-50 గం తమిళమున వార్తలు. 8-0 గం. రికార్డులు 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-30 గం. కే. వాగాంబుజం (గాత్రం) 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. పిల్లలకై ప్రసారం (తమిళం) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-40 గం. రికార్డులు. 2-0 గం తమిళమున వార్తలు. 2-5 గం. రికార్డులు. 2-10 గం. కే. వాగాంబుజం (గాత్రం) 2-30 గం. యస్. లక్ష్మయ్యనాయుడు (మురళి) 3-0 గం. రికార్డులు. 3-30 గం. ముగింపు.

సాయంకాలం: 4-30 గం. పిల్లలకై ప్రసారం. (ఇంగ్లీషు) 5-0 గం. రికార్డులు. 5-30 గం. సరస్వతీస్టోర్సు ఆర్కెస్ట్రా 6-15 గం. రికార్డులు. 6-30 గం. ఆంగ్లమున వార్తలు. 6-35 గం. వాణిజ్యవార్తలు. 6-45 గం. భజనలు. 7-0 గం. శ్రోతలనుండి లేఖలు 7-10 గం. సరస్వతి స్టోర్సు ఆర్కెస్ట్రా 7-35 గం. తమిళమున వార్తలు. 7-45 గం. యుద్ధకథ (తెలుగు) 8-0 గం. మధురమణి అయ్యరు (గాత్రం) 9-15 గం. స్థానిక ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు 9-45 గం. ప్రసంగం. 10-0 గం. యస్. లక్ష్మయ్యనాయుడు (మురళి) 10-30 గం. ముగింపు.

మదరాసు 2. 48 73; 41-27 మీటర్లు. ఉదయం: 7-30 గం. నుండి 7-40 గం. వరకు మదరాసు 1 లో వలె. 7-40 గం. రికార్డులు. 8-0 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2 గం వరకు మదరాసు 1 లో వలె. 2-0 గం. రికార్డులు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. నుండి 3-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 3-30 గం. ముగింపు.

సాయంత్రం: 4-30 గం. నుండి 6-15 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-15 గం. ముళియాళంలో వార్తలు. 6-22 గం. కన్నడమున వార్తలు. 6-30 గం. నుండి 7-25 గం. వరకు మదరాసు 1 లో వలె. 7-25 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. రికార్డులు 7-45 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-20 గం. విరామం. 9-30 గం. రికార్డులు. 9-45 గం. నుండి 10-0 గం వరకు మదరాసు 1 లో వలె. 10-0 గం. నుండి 10-30 గం. యూరోపియను సంగీతం 10-30 గం. ముగింపు.

అఖిలభారత వాతావరణం

పూనా, జూలై 22:—

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు జూలై 18 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దినపత్రికటింపబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	0	0	0
బొంబాయి	83	76	0 8
కలకత్తా	82	76	0.2
కాన్పూరు	89	79	0
కటకం	84	77	0 6
డార్జిలింగ్	67	58	0.8
ఢిల్లీ	91	80	0
జేరా డన్	86	75	0.2
జబోబాబాద్	107	85	0
కరాచి	86	85	0
లాహోరు	93	79	0
లక్నో	91	78	0
మదరాసు	93	78	—
నాగపూరు	88	76	—
పాట్నా	90	80	0
పెషావరు	88	77	0
షిలాంగ్	75	65	0.2
సిమ్లా	64	59	3 8

బళ్లారిజిల్లాలో ఎక్కువ షౌము జనాభా

బళ్ళారి, జూలయి 20:—

నేను వచ్చిన అధికార నివేదిక ప్రకారము, బళ్ళారిజిల్లాలో కరవు జన సంఖ్య 1,93,827 ఇది రాయలసీమ కరవు జిల్లాలన్నిటిలోనికి పెద్దసంఖ్య. ఈ జిల్లాలో 29 షౌము నివారణ కేంద్రములు పని చేయుచున్నవి.

గత వారము ధాన్యము లేకపోవుట చేత, అన్ని కేంద్రములలోనూ, కరవు జనమునకు సగము కూలి ఇవ్వబడెను. కలరా రేగుటచే, కురుగోడులో నున్న షౌము వంటశాల మూయబడెను. (స్వ. వి.)

LANE • PRIMA • LE COULTRE • REVERSO • SANDOW •
UNIPLANE • PRIMA • LE COULTRE • REVERSO
JOHN BARREL • DUOPLANE • UNIPLANE
సర్వకాల సర్వావస్థలయందు ఖ్యాతిగాంచినవి
ఫేవర్ లూబా
అండ్ కంపెనీ లిమిటెడ్.,
బొంబాయి & కలకత్తా.
FAVRE-LEUBA
AND COMPANY LIMITED
BOMBAY & CALCUTTA

రూ. 1000 బహుమానము
బుతుస్రావం
మెన్సోలైఫ్ పిల్సు ఏ బారంవల్ల మంకగాల మయినా ఆగిపోయిన ఋతుస్రావమునైనా ఒక్కరోజులో సరిచేసి, నెలనెలకు ముట్లు అయ్యేటట్లు మదర్సగలదు. నెల రు. 5-8-0. వి. పి. ఛార్జీ అదనం. మెన్సోలైఫ్ స్పెషల్: బాధ లేకుండ ఋతుశూలమును తిరిగి సమకూర్చును. బాటిలు రు. 12-4-0. 100% స్యూరంటీ.
జననిగ్రహం
రంపా: చిడ్డలు పుట్టకుండా వుండడానికి సత్ఫలమైన మార్గం. కండోమ్లదాన్ పూచీకత్తుమీదు. నెల రు. 3-4. శాశ్వతంగా చిడ్డలు పుట్టుకుండుటకు పూచీకత్తు మందు నెల రు. 7-4. ఏలా గర్భనిరోధ్యలేదని తెలిపితే డబ్బు తిరిగి పంపివేయుటకు స్యూరంటీ. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో అరపాలి. 3 (2-79)
ఈ మందులలో యేజైనా పనిచెయ్యలేదని ఋజువుచేసినవారికి రు: 1000 లు బహుమతి.
KAVIRAJ L. SINGHA B. R. V. B. (A. P. M.) Gwalimandi, LAHORE.

పడుచుదనపు సౌందర్యం
పడుచుదనపు, మృదువైన శరీరముయొక్క సహజ సౌందర్యానికి పియర్సు సబ్బుతో రుద్దుకోవలెను. పియర్సుయొక్క నురుగు, శరీరంమీది మురికిని శుభ్రపరుస్తుంది. అందులో కలిపిన గ్లిసరిన్ మీ శరీరాన్ని మృదువుగా, నునిగ లాడునట్లుండుతుంది. శరీరానికి పోషణ నిచ్చు దాని గుణము, రోమ కూపాలలోకి దుమ్ము చొరకుండా జేసి, శరీరానికి క్రొత్త అందాన్ని చేకూరుస్తుంది. పియర్సు సబ్బుయొక్క మనోహరమైన సుగంధము చాలసేపు పోకుండా హాయిగా నుండును.
పియర్సు సబ్బు
Pears Soap
TG. 32-168
A. & F. PEARS LIMITED, ISLEWORTH, ENGLAND.

రక్త—దోషాంతక
రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.
6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0
16 ఔ॥ ,, ,, 3—0—0
DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.
డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్
సుల్తాన్ బజారు, హైదరాబాదు (దక్కన్).
బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.